నగరనిజం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు
విలేకరులు కావలెను ఆసక్తి
ఉన్నవారు ఈ క్రింది నెంబర్ ఫోన్‌కి
చేయగలరు : ☎8247467562
Email Id : nagaranijam@gmail.com
Website : www.nagaranijam.com

# నగరనిజం

www.nagaranijam.com
అక్షరనిజం నగరనిజం
తెలుగు దిన పత్రిక

NN NEWS నగరనిజం

| సంపుటి : 12 | సంచిక : 269 | రంగారెడ్డి | ఎడిటర్ : ఏలె. పురుషోత్తం | 18 బుధవారం,డిసెంబర్,2024 | పేజీలు : 4+ | ₹ 3 |
|---|---|---|---|---|---|---|

Published From Rangareddy,Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad

## మొబైల్ యాప్ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి

రంగారెడ్డి జిల్లా /నగరనిజం: ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన వారికి లబ్ధి చేకూర్చే విధంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా జరిపిస్తున్న మొబైల్ యాప్ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం టెలి కాన్ఫరెన్స్ ద్వారా ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, మండలాల ప్రత్యేక అధికారులతో ఇందిరమ్మ ఇళ్ల పథకం కోసం ప్రజాపాలనలో వచ్చిన దరఖాస్తులను సర్వేయర్లు ఇంటింటికి తిరిగి సక్రమంగా మొబైల్ యాప్ లో నమోదు చేయాలని సూచించారు. ప్రభుత్వ మార్గదర్శకాలు పాటిస్తూ పొరపాట్లకు తావు లేకుండా జాగ్రత్తగా ఆన్లైన్ యాప్ లో నమోదు చేయాలని అన్నారు ఈ నెలాఖరులోగా వందకు వంద శాతం సర్వే పూర్తి చేయాలని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల కోసం ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న వారికి ఏమైనా సందేహాలు ఉంటే జిల్లా కలెక్టరేట్ లో ఉదయం 10:30 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు టోల్ ఫ్రీ నెంబర్ 7674961606కు ఫోన్ చేయవచ్చని కలెక్టర్ తెలియజేశారు. అదే విధంగా ఇందిరమ్మ ఇళ్ల కోసం ఏమైనా సందేహాలు ఉంటే మున్సిపల్ పరిధిలోని వార్డ్ అధికారిని, గ్రామాలలో ఉండేవారు పంచాయితీ కార్యదర్శిని సంప్రదించి సందేహాలు నివృత్తి తీసుకోవచ్చని అన్నారు. ముందుగా సమగ్ర ఇంటింటి సర్వే, గ్రూప్-2 పరీక్షలు విజయవంతంగా నిర్వహించి నందుకు అధికారులను కలెక్టర్ అభినందించారు.

### జనవరి 4,5 తేదీలలో నిర్వహించే ఇస్తేమ కార్యక్రమానికి సంబంధించిన అన్ని ఏర్పాట్లను ఈ నెలాఖరులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి



రంగారెడ్డి జిల్లా /నగరనిజం: రంగారెడ్డి జిల్లా శంకర్ పల్లిలో జనవరి 4,5 తేదీలలో నిర్వహించే ఇస్తేమ కార్యక్రమానికి సంబంధించిన అన్ని ఏర్పాట్లను ఈ నెలాఖరులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి అధికారులను ఆదేశించారు. శంకర్ పల్లిలో జనవరి 4,5 తేదీలలో నిర్వహించే ఇస్తేమ కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను ముస్లిం మత పెద్దలు, అధికారులతో కలిసి మంగళవారం జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అధికారులు, మత పెద్దలు సమన్వయంతో పని చేస్తూ ఇస్తేమ కార్యక్రమం విజయవంతంగా జరిగేలా కృషి చేయాలన్నారు. ఇస్తేమా కార్యక్రమానికి లక్షలాది మంది హాజరు అవుతున్న నేపథ్యంలో డివైడర్లతో కూడిన విస్తీర్ణమైన రోడ్లను ఏర్పాటు చేయాలన్నారు. ట్రాఫిక్ అంతరాయం ఏర్పడకుండా పార్కింగ్ స్థలాలను గుర్తించాలని పోలీస్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఇస్తేమా కార్యక్రమం విజయవంతం దిశగా అధికారులందరూ సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. మంచి నీరు సమృద్ధిగా ఉండేలా చర్యలు తీసుకోవాలని మిషన్ భగీరథ అధికారులకు కలెక్టర్ తెలిపారు. విద్యుత్తు అంతరాయం లేకుండా తగినన్ని ట్రాన్స్ఫార్మర్లను, పోల్స్, వైరింగ్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. తగినన్ని మొబైల్ టాయిలెట్స్ ఏర్పాటు చేయాలని, పారిశుద్ధ్య పనుల విషయంలో పెద్ద మొత్తంలో సిబ్బందిని ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని శంకర్ పల్లి మున్సిపల్ కమిషనర్ కు సూచించారు. లైటింగ్ కూడా ఏర్పాటు చేయాలన్నారు. ప్రతిరోజు సంబంధిత అధికారులు తమకు నిర్దేశించిన పనులను పర్యవేక్షిస్తూ వేగవంతం చేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ళ శాసన సభ్యులు కాలే యాదయ్య, తెలంగాణ మైనారిటీల రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషనల్ సొసైటీ వైస్ చైర్మన్ ప్రెసిడెంట్ మహ్మద్ ఫహీముద్దీన్ ఖురేషీ, ఆర్డీవో చంద్రకళ, డిఎండబ్ల్యుఓ నవీన్ రెడ్డి, డిపిఓ సురేష్ మోహన్, ఈఈ ఆర్.డబ్ల్యూఎస్ రాజేశ్వర్, మిషన్ భగీరథ అధికారులు, తహసిల్దార్ సురేందర్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, వివిధ శాఖల అధికారులు, ముస్లిం మత పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

## ఆంజనేయ స్వామి ఆలయం వద్ద బోర్ వేయించిన దాత


- శ్రీ ఆంజనేయ స్వామి ఆశీస్సులు ఎల్లప్పుడూ స్వామి భక్తులపై ఉండాలని సదుద్దేశంతో బోర్ వేయించా -బండ నాగరాజు యాదవ్.



మెదక్ బ్యూరో/ నగర నిజం: మెదక్ జిల్లా గజ్వేల్ నియోజకవర్గం తూప్రాన్ మున్సిపాలిటీ కేంద్రంలో రెండవ కొండగట్టుగా పేరుగాంచిన మహిమగల భక్త వీరాంజనేయ స్వామి ఆలయం వద్ద హనుమాన్ భక్త బృందం ఆత్రేయ గురుస్వామి సమక్షంలో నాయకులు బండ నాగరాజు యాదవ్ సహకారంతో భక్తులకు సౌకర్యార్థం త్రాగడానికి ,సుద్దిగా స్నానం ఆచరించడానికి దేవాలయం వద్ద పూజలు నిర్వహించి బోర్ వేయించారు. అనంతరం బండ నాగరాజు యాదవ్ మాట్లాడుతూ శ్రీ ఆంజనేయ స్వామి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని హనుమంతుని కృపతో వాటర్ ఫుల్ రావడం ,సంతోషకరంగా ఉందని ఇక్కడ హనుమంతుడు భక్తులకు కోరిన కోరికలను ఇస్తూ ఇలవేల్పుగా కొలవబడుతున్నాడని నమ్మకంతో ఇక్కడ దైవదర్శనం చేసినచో అన్ని విధాల శుభాలు జరుగునని మాట్లాడుతూ తెలిపారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ భక్త బృందం సభ్యులు చిన్న లింగ్ మల్లికార్జున్ గౌడ్, రిపోటర్ జైపాల్ రేపల్లె యాదగిరి,గడ్డం ప్రశాంత్ కుమార్, రేపల్లె నాగరాజు, యాదగిరి,రమేష్,శ్రీకాంత్ ప్రజా ప్రతినిధులు హనుమాన్ భక్త బృందం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బేడీలు వేసి అరెస్ట్లు చేసి రైతన్నలను క్షోభకి గురి చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

- మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్



వికారాబాద్/నగరనిజం: బిఆర్యస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ఇచ్చిన పిలుపు మేరకు వికారాబాద్ జిల్లా బిఆర్యస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ అధ్యక్షతన వికారాబాద్ మునిసిపల్ పరిధిలోని రైల్వే స్టేషన్ సర్కిల్ లో గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి విగ్రహానికి వినతి పత్రం సమర్పించారు. వినతి పత్రంలో భాగంగా లగచర్ల రైతులపై అక్రమంగా కేసులు పెట్టి, అనేక ఆంక్షలు విధించి, గుండె నొప్పితో బాధపడుతున్న సరే బేడీలు వేసి మరి అరెస్ట్ లు చేసి, జైళ్లలో వేసి ఆపై శారీరకంగా వారిపై దాడి చేసి, థర్డ్ డిగ్రీ ప్రయోగించిన ఈ కాంగ్రెస్ ప్రభుత్వ ఆగడాలని ఇకనైనా ఆపాలని, అలాగే రైతన్నలపై నమోదు చేసిన అక్రమ కేసులను ఎత్తివేసి, వారిని వెంటనే విడుదల చేయాలని బిఆర్యస్ పార్టీ తరపున మరియు రైతుల పక్షాన కోరడమైనది. మాజీ బీసీ కమీషన్ సభ్యులు శుభప్రద్ పటేల్, మాజీ జెడ్పి వైస్ చైర్మన్ విజయ్ కుమార్, బిఆర్యస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, కౌన్సిలర్లు అనంత్ రెడ్డి, గోపాల్, రామస్వామి, కృష్ణ, సీనియర్ నాయకులు మేక చంద్రశేఖర్ రెడ్డి, పిఏసిఏస్ వైస్ చైర్మన్ పాండు, మైనారిటీ నాయకులు ఘాయాజ్, గఫ్ఫార్ నాయకులు మహిపాల్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సత్యయ్య గౌడ్, అశోక్ మాజీ కౌన్సిలర్ లక్ష్మన్, ర్. మల్లేశం, మంచన్ పల్లి సురేష్, రాజేందర్ గౌడ్, కృష్ణ, గాండ్ల మల్లికార్జున్, సంగమేష్, శ్రీనివాస్ గౌడ్, సుభాష్, మంగలి రవి, మహిపాల్, సిద్ధూరీర్ శ్రీనివాస్, ఉపేందర్ రెడ్డి, జైపాల్ తదితరులు పాల్గొన్నారు. వికారాబాద్ నియోజకవర్గ కేంద్రంతో పాటు మండల కేంద్రాల్లో, గ్రామల్లో గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి విగ్రహాలకి వినతి పత్రాలు అందజేసిన బిఆర్యస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గోన్నారు.

## రాయికోడ్ తహసీల్దార్ సమయపాలన పాటించని అధికారులు



(నగరనిజం) 17 డిసెంబర్ సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలంలో పనిచేస్తున్న రెవెన్యూ అధికారులు విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారు. తహసీల్దార్, నాయబ్ తహశీల్దార్ మరియు సిబ్బంది సమయపాలన పాటించకుండా సుదూర ప్రాంతాల నుండి అప్ అండ్ డౌన్ చేస్తూ విధులకు ఇష్టం వచ్చిన సమయంలో హాజరు కావడంతో అధికారుల కోసం ప్రజలు పడిగా పులు కాయాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఒకవైపు నూతనంగా ఏర్పడిన ప్రజా ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిత్యం పనిచేస్తామని చెబుతుంటే ఇక్కడి రెవెన్యూ అధికారులు మాత్రం అందుకు భిన్నంగా వ్యవహరిస్తున్నారు. ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే ప్రజలు అధికారుల కోసం గంటల తరబడి పడిగాపులు కాయాల్సిన పరిస్థితి ఏర్పడింది. మంగళవారం ఉదయం 10 గంటలు దాటిన రెవిన్యూ అధికారులు విధులకు హాజరు కాకపోవడం గమనార్హం.. అధికారులు ఎవరూ రాకపోవడంతో ఈ రెండు కార్యాలయాల్లో కాలి కుర్చీలు దర్శనమిస్తున్నాయి. సమయపాలన పాటించిన అధికారులపై విచారణ చేపట్టి వీరిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని పలు గ్రామాల ప్రజలు జిల్లా కలెక్టర్ ను కోరారు.

## సర్పంచుల పెండింగ్ బిల్లులు 2019 నుండి బకాయి పెట్టింది బిఆర్ఎస్ ప్రభుత్వం కాదా

- సర్పంచుల ఆత్మహత్యలకు, అప్పులకు మాజీ మంత్రి హరీష్ రావు, కొత్త ప్రభాకర్ రెడ్డి, బిఆర్ఎస్ ప్రభుత్వం కారణం
- దొంగే దొంగ అన్నట్టు ఉన్నది హరీష్ రావు, కొత్త ప్రభాకర్ రెడ్డి వ్యవహారం
- హరీష్ రావు, కొత్త ప్రభాకర్ రెడ్డి గురుకుల హాస్టల్ గురించి మాట్లాడటం సిగ్గుచేటు
- ప్రజా యుద్ధనౌక గద్దర్ గారికి అపాయింట్మెంట్ ఇవ్వని బిఆర్ఎస్ ప్రభుత్వం వారి గురించి మాట్లాడే నైతిక హక్కు హరీష్ రావు లేదు
- పది సంవత్సరాలు ఎంపీగా ఉండి దుబ్బాక అభివృద్ధి ఆలోచించని వ్యక్తిగత కొత్త ప్రభాకర్ రెడ్డి దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్



అక్బర్ పేట భూంపల్లి మండలం, డిసెంబర్,16,(నగరనిజం): మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం 2019 సంవత్సరం నుండి సర్పంచులకు బిల్లులు ఇవ్వక సర్పంచులను అప్పుల పాలు చేసి ఆత్మహత్యలు చేసుకునేలా చేసింది హరీష్ రావు, కొత్త ప్రభాకర్ రెడ్డి మరియు బిఆర్ఎస్ ప్రభుత్వం కాదా అని ప్రశ్నించారు. బిఆర్ఎస్ ప్రభుత్వం బకాయి పెట్టిన సర్పంచుల పెండింగ్ బిల్లులను కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కొన్నింటిని విడుదల చేసిందని, మరికొన్నింటినీ విడుదల చేయడానికి సిద్ధంగా ఉందని తెలిపారు. ఈ రోజు గురుకుల హాస్టల్లో అనేక సమస్యలు ఉన్నాయని ఎమ్మెల్యేలు కొత్త ప్రభాకర్ రెడ్డి, హరీష్ రావు గారు మాట్లాడడం సిగ్గుచేటని తెలిపారు. గత పది సంవత్సరాలు బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉండి అధికారం కోల్పోయి సంవత్సరం కాగానే వారికి గురుకులాలలో ఉన్న సమస్యలను కనబడుతున్నాయి అంటే పది సంవత్సరాలలో గురుకుల హాస్టల్ కు మరియు పాఠశాలలకు ఏమి చేసింది లేదని వారే ఒప్పుకున్నట్టు అయిందని తెలిపారు. ప్రజా యుద్ధనౌక గద్దర్ గారు తెలంగాణ ఉద్యమం కోసం తన యొక్క పాట తోటి, ఆట తోటి తెలంగాణ ప్రజలను, యువకులను చైతన్య పరిచిన గద్దర్ గారికి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గారు అపాయింట్మెంట్ కోసం అప్పుడున్న ప్రజాభవన్ దగ్గర గంటల తరబడి ఎండలు నిరీక్షణ చేసి వెనుతిరిగితే మీరు మంత్రిగా ఉండి గద్దర్ గారికి అపాయింట్మెంట్ ఇప్పించలేని హరీష్ రావు గారు తెలంగాణకు ప్రజలకు సమాధానం చెప్పాలి డిమాండ్ చేశారు. ఈ రోజు ప్రజా ప్రభుత్వం తెలంగాణ కోసం కష్టపడ్డ కవులును, కళాకారులను గుర్తిస్తుందని తెలిపారు. 10 సంవత్సరాలు మెదక్ ఎంపీగా ఉండి కొత్త ప్రభాకర్ రెడ్డి దుబ్బాక అభివృద్ధిని గాలికి వదిలేసి ఎంపీ నిధులన్నీ సిద్దిపేట, గజ్వేల్ కి తరలించి దుబ్బాకకు అన్యాయం చేసి దుబ్బాక రోడ్ల గురించి మాట్లాడడం సిగ్గుచేటని తెలిపారు. దుబ్బాక అభివృద్ధికి మీరు చేసింది ఏమీ లేదని తెలిపారు. మీరు అధికారంలో ఉండగా విద్య వ్యవస్థను గాని, సర్పంచ్ పెండింగ్ బిల్లుల విషయం గాని మరియు తెలంగాణ యుద్ధనౌక గద్దర్ గారిని గాని ఎందుకు పట్టించుకోలేదో చెప్పాలని డిమాండ్ చేశారు. అధికారం పోగానే ప్రజలను రెచ్చగొట్టే విధంగా మాట్లాడడం హరీష్ రావుకు వెన్నతో పెట్టిన విద్య అని కానీ ప్రజలు ఎప్పుడూ అమాయకులు కారు అని హరీష్ రావు, ప్రభాకర్ రెడ్డి గమనించాలని తెలిపారు. దొంగే దొంగ అన్నట్లు ఉన్నది కొత్త ప్రభాకర్ రెడ్డి, హరీష్ రావు వ్యవహారం అని తెలిపిన దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ అధ్యక్షులు అబ్బుల లోకేష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాల్తే వెంకటేశం, ఎల్లన్న గారి సురేందర్ రెడ్డి, ఎల్లన్న గారి మధుసూదన్ రెడ్డి, ఎమ్మా ఆంజనేయులు పాల్గొన్నారు.



# తెలంగాణ మార్షల్ ఆర్ట్స్ ఛాంపియన్షిప్ పోటీల్లో సత్తా చాటిన శంషాబాద్ చిన్నారులు

- గోల్డ్, రజతం, కాంస్య పథకాలను దక్కించుకున్న బివన్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ విద్యార్థులు
- చిన్నారులను అభినందించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, కౌన్సిలర్ మేకల వెంకటేష్ ముదిరాజ్




రాజేంద్రనగర్, డిసెంబర్ 16(నగరనిజం ప్రతినిధి):రంగారెడ్డి జిల్లాలోని మొయినాబాద్ వేదికగా జరిగిన తెలంగాణ 10వ జాతీయ మార్షల్ ఆర్ట్స్ ఛాంపియన్షిప్ 2024 పోటీల్లో శంషాబాద్ కు చెందిన చిన్నారులు సత్తా చాటారు. ఈ మేరకు కరాటే పోటీల్లో సత్తా చాటిన చిన్నారులు గోల్డ్, సిల్వర్, రజత పథకాలను కైవసం చేసుకుని కాలర్ ఎగరే సారు. మరోవైపు జాతీయస్థాయి మార్షల్ ఆర్ట్స్ ఛాంపియన్షిప్ పోటీల్లో సత్తా చాటిన శంషాబాద్ చిన్నారులను రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ స్థానిక కౌన్సిలర్ మేకల వెంకటేష్ ముదిరాజ్ అభినందించారు. రంగారెడ్డి జిల్లా లోని శంషాబాద్ మున్సిపాలిటీకి చెందిన పలువురు చిన్నారులు గత మూడేళ్లుగా బివన్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ లో శిక్షణ పొందుతున్నారు. ఈ మేరకు కరాటే మాస్టర్ భగవాన్ దాస్ నాయక్ చిన్నారులను కరాటే లో శిక్షణ ఇచ్చి అద్భుతంగా తీర్చిదిద్దారు. ఈ నేపథ్యంలో రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ లోని ఫైర్ ఫాక్స్ స్టేడియం వేదికగా డిసెంబర్ 13 నుండి 15 వరకు 10వ జాతీయ టోంగ్ – ఇల్మూ – దు మార్షల్ ఆర్ట్స్ ఛాంపియన్షిప్ 2024 పోటీలు జరిగాయి. ఈ పోటీల్లో పాల్గొన్న బివన్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ విద్యార్థులు సత్తా చాటారు. ఈ మేర కు బంగారు పథకాలతో పాటు రజతం, కాంస్య పథకాలను కైవసం చేసుకుని కాలర్ ఎగరే సారు. ఈ నేపథ్యంలో శంషాబాద్ మున్సిపాలిటీ లోని సిద్ధాంతి కౌన్సిలర్ మేకల వెంకటేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో మార్షల్ ఆర్ట్స్ లో సత్తా చాటిన విద్యార్థులు మంగళవారం నాడు రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ను ఆయన నివాసంలో కలుసుకున్నారు. ఈ సందర్భంగా జాతీయస్థాయి మార్షల్ ఆర్ట్స్ పోటీల్లో సత్తా చాటిన చిన్నారులను ప్రకాష్ గౌడ్ అభినందించారు. చిన్నతనం లోనే చిన్నారులు మార్షల్ ఆర్ట్స్ లో ప్రతిభ కనబరచడం అద్భుతమన్నారు. ఆత్మ రక్షణ కోసం మార్షల్ ఆర్ట్స్ ఎంతో అవసరమని,చిన్నప్పటినుండే మార్షల్ ఆర్ట్స్ లో చిన్నారులు సత్తా చాటడం అభినందనీయమని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ప్రశంసించారు.

# అంబేద్కర్ రైతులపై పాశవికంగా దాడులకు పాల్పడుతూ బేడీలు వేసిన ఈ ప్రభుత్వానికి సద్బుద్ధిని ప్రసాదించు.

## బిఆర్ఎస్ శ్రేణులు



కుత్బుల్లాపూర్,డిసెంబర్ 17,( నగర నిజం): లగచర్ల రైతులపై ప్రభుత్వం నిరంకుశంగా, పాశవికంగా థర్డ్ డిగ్రీని ప్రయోగిస్తూ కేసులను పెట్టడాన్ని నిరసిస్తూ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు తెలంగాణ ప్రభుత్వానికి సబ్బుద్ధిని ప్రసాదించమని కోరుతూ రాష్ట్ర వ్యాప్తంగా బిఆర్ఎస్ శ్రేణుల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ ఆదేశాల మేరకు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలోని నాయకులు, కార్యకర్తలు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... గత పాలకుల హయాంలో బీడు భూములుగా మారిన తెలంగాణ రాష్ట్రాన్ని కాళేశ్వరం వంటి భారీ ప్రాజెక్టులు, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, రైతు బధు, రైతు బీమా వంటి పథకాలతో రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేసి కోటిన్నర టన్నుల దిగుబడిని సృష్టించిన మహనీయులు బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ అయితే తమ అనుభవ రాహిత్యం, అవగాహన లేమితో పండుగగా ఉన్న వ్యవసాయాన్ని దండగ మార్చిన ఘనత నేటి పాలకుల దన్నారు.రంగారెడ్డి నగర్ డివిజన్ లో.బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు ఎమ్మెల్సీ మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శంబిపూర్ రాజు కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి వివేకానంద ఆదేశాల మేరకు రంగారెడ్డి నగర్ డివిజన్ నంద నగర్ లో కార్పొరేటర్ విజయ శేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో డాక్టర్ బిఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పిస్తూ వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో. కార్తిక్ గౌడ్, లక్ష్మీ నాథ్, బాలునేత, హరిబాబు, శంకరయ్య, రహీం, సుమన్ ఆనంద్, సతీశ్ గట్టోజి, దాస్, కొండ శ్రీనివాస్, బాబు రావు, హాశం, రమ్మీ గౌడ్, అల్లు, టీంకు గౌడ్, , సాయి, మహిళా నాయకురాళ్లు పద్మ, దుర్గమ్మ, విజయ తదితరులు పాల్గొన్నారు.

# అడ్డాల వద్ద భవన నిర్మాణ కార్మికులకు సదుపాయాలు కల్పించాలి- ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి బాలరాజు

- అడ్డాల వద్ద కార్మికులకు టాయిలెట్స్ తో పాటు భోజనం, మంచినీటి సదుపాయాలు కల్పించాలని డిమాండ్
- శంషాబాద్ ఎలైట్ హోటల్ లో భవన నిర్మాణ కార్మికుల రాష్ట్ర ఆహ్వాన సంఘం సమావేశం
- ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు ఆధ్వర్యంలో సమావేశం





రాజేంద్రనగర్, డిసెంబర్ 16(నగరనిజం ప్రతినిధి):శంషాబాద్ తో పాటు రాష్ట్ర వ్యాప్తంగా కార్మికుల అడ్డాల వద్ద భవన నిర్మాణ కార్మికులకు కావాల్సిన కనీస సదుపాయాలను తక్షణమే కల్పించాలని ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ బాలరాజ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అడ్డాల వద్ద కనీస సదుపాయాలు లేక భవన నిర్మాణ కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం నాడు రంగారెడ్డి జిల్లాలోని శంషాబాద్ ఎలైట్ హోటల్ లో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు ఆధ్వర్యంలో నిర్వహించిన భవన నిర్మాణ కార్మికుల రాష్ట్ర ఆహ్వాన సంఘం సమావేశానికి ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాలరాజ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన బాలరాజ్... అడ్డాల వద్ద కనీసం టాయిలెట్స్ సదుపాయం లేకపోవడంతో అడ్డా కూలీలు, భవన నిర్మాణ కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. అదేవిధంగా రెక్కాడితే గానీ డొక్కాడని భవన నిర్మాణ కార్మికుల సౌకర్యార్థం గ్రేటర్ హైదరాబాద్ తరహాలో ఐదు రూపాయలకు భోజన సదుపాయాన్ని ఏర్పాటు చేయాలని, తాగేందుకు మంచినీటి సదుపాయం కల్పించాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భవన నిర్మాణ కార్మికులు చేస్తున్న భవనాల వద్ద కార్మిక శాఖ సెస్సు రూపంలో డబ్బులు వసూలు చేస్తున్నప్పటికీ కార్మికులకు కావాల్సిన కనీస సదుపాయాలు కల్పించడం లేదని బాలరాజు విమర్శించారు. కోట్లాది రూపాయల సెస్ వసూలు చేస్తున్నప్పటికీ కార్మిక శాఖ అధికారులు కార్మికుల సంక్షేమాన్ని విస్మరించడం బాధాకరమన్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం తక్షణమే స్పందించి రాష్ట్రవ్యాప్తంగా అడ్డాల వద్ద భవన నిర్మాణ కార్మికులకు కావాల్సిన కనీస సదుపాయాలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.

- **ఏప్రిల్ లో శంషాబాద్ వేదికగా భవన నిర్మాణ కార్మికుల రాష్ట్ర మహాసభలు**

వచ్చే ఏడాది ఏప్రిల్ మాసంలో రంగారెడ్డి జిల్లాలోని శంషాబాద్ వేదికగా భవన నిర్మాణ కార్మికుల రాష్ట్ర మహాసభలు జరుగుతాయని బాలరాజు ప్రకటించారు. ఈ మహాసభలను విజయవంతం చేయడానికి ఏఐటీయూసీ నేతలు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సామిడి శేఖర్ రెడ్డి, జిల్లా కార్యదర్శులు ఎస్ మల్లేష్, కే చందు యాదవ్, జిల్లా ఉపాధ్యక్షుడు హరి సింగ్ నాయక్,సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు టి రామకృష్ణ, బాతరాజు నరసింహ,సీపీఐ శంషాబాద్ మండల కార్యదర్శి నర్రాగిరి, జిల్లా కార్యవర్గ సభ్యులు సక్రు నాయక్, రాములు గౌడ్, కేతరాజు నరసింహ, బాబురావు తదితరులు పాల్గొన్నారు.

# -లగచర్ల రైతులను బేషరతుగా విడుదల చేయాలి - బీఆర్ఎస్ రాష్ట్ర నేతలు సతీష్,శ్రీనివాస్

- కేటీఆర్ పిలుపుమేరకు శంషాబాద్ వద్ద లగచర్ల ఘటన పై బీఆర్ఎస్ ఆందోళన
- రైతులను విడుదల చేయాలంటూ అంబేద్కర్ విగ్రహానికి గులాబీ పార్టీ రాష్ట్ర నేతలు సతీష్,మంచర్ల శ్రీనివాస్ వినతి పత్రాలు



రాజేంద్రనగర్, డిసెంబర్ 16(నగరనిజం ప్రతినిధి):లగచర్ల ఘటనలో అరెస్టు చేసిన రైతులను తక్షణమే బేషరతుగా విడుదల చేయాలని బీఆర్ఎస్ రాష్ట్ర నేతలు బూరుకుంట సతీష్, మంచర్ల శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లగచర్ల రైతులను విడుదల చేయకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలను ఉధృతం చేస్తామని వారు ప్రకటించారు. లగచర్ల ఘటనను నిరసిస్తూ కేటీఆర్ ఇచ్చిన పిలుపుమేరకు మంగళవారం నాడు రంగారెడ్డి జిల్లాలోని శంషాబాద్ అంబేద్కర్ చౌరస్తా వద్ద గులాబీ పార్టీ నేతలు ఆందోళన చేపట్టారు. ఈ మేరకు పోలీసుల అరెస్టు చేసిన లగచర్ల రైతులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ అంబేద్కర్ విగ్రహానికి వినూత్న రీతిలో వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన పార్టీ రాష్ట్ర నేతలు బురుకుంట సతీష్, మంచర్ల శ్రీనివాస్... లగచర్ల ఘటనను తీవ్రంగా ఖండించారు. ఫార్మా కంపెనీ ఏర్పాటును వ్యతిరేకిస్తూ తమ పొలాలను ఇచ్చేందుకు నిరాకరించిన రైతులపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం తప్పుడు కేసులు బనాయించి అరెస్టు చేసిందని ఆరోపించారు. అంతేకాకుండా జైలులో అనారోగ్యానికి గురైన రైతులకు బేడీలు వేసి ఆసుపత్రికి తరలించడం సిగ్గుచేటన్నారు. ప్రభుత్వం తక్షణమే లగచర్ల రైతులను విడుదల చేయాలని సతీష్, శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నేతలు మంచర్ల మోహన్ రావు, చిన్న గండు రాజేందర్, గూడపు అశోక్, గుంటి చరణ్, రాచమల్ల రమేష్, రాజు నాయక్, జగదీశ్వర్ గౌడ్, శ్రీకాంత్, శ్రీశైలం, శ్రీకాంత్, జె శ్రీనివాస్, కే నరసింహ, అర్జున్, నరసింహ, వెంకటేష్ ముదిరాజ్, కే మురళి తదితరులు పాల్గొన్నారు.

# రైతుల పట్ల ఎందుకింత అహంకారం

- లగచర్ల రైతులను వెంటనే విడుదల చేయాలి
- మహేశ్వరం మండల్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు అంగోతు రాజు నాయక్





మహేశ్వరం, డిసెంబర్ 17, (నగరనిజం) :రైతుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం అహంకారంగా వ్యవహరిస్తున్న తీరు అత్యంత దుర్మార్గమని మహేశ్వరం మండలం బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు అంగోత్ రాజు నాయక్ పేర్కొన్నారు, బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఆదేశాల మేరకు మహేశ్వరం మండలం కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కర్రొల్ల చంద్రయ్య తదితరులతో కలిసి ఆయన డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి వికారాబాద్ జిల్లా లగచర్ల రైతులపై జరిగిన దాడి ఘటనపై వినతిపత్రాన్ని అందజేశారు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజ్యాంగానికి విరుద్ధంగా కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తుందని వారు ఆరోపించారు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అరాచకాల నుండి లగచర్ల రైతులను విడుదల చేసి కాపాడాలని వారు అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రాన్ని అందజేశామని తెలిపారు, రైతులపై జరిగిన దాడి ఘటనపై అసెంబ్లీలో చర్చించకుండా పక్కన పెట్టడం రైతుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎంత చిత్తశుద్ధి ఉందో అర్థమవుతుందని వారు అన్నారు, అన్నం పెట్టే రైతన్నలకు బేడీలు వెయ్యడం అత్యంత దుర్మార్గమని వారు తీవ్రంగా ఖండించారు, ముఖ్యంగా దళిత గిరిజనులు కాంగ్రెస్ ప్రభుత్వంలో తీవ్ర అణచివేతకు గురవుతున్నారని వారు ఆరోపించారు, రైతుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకింత అహంకారా ధోరణితో వ్యవహరిస్తుందోనని వారు ప్రశ్నించారు, పేద దళిత గిరిజనులు తరతరాలుగా సాగు చేసుకుంటున్న భూములను రేవంత్ సర్కార్ బలవంతంగా లాకుంటుందని వారు ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ,పి.ఏ.సి.ఎస్ చైర్మన్ మంచే పాండు యాదవ్ ,పి.ఏ.సి.ఎస్ వైస్ చైర్మన్ దేవరంపల్లి వెంకటేశ్వర రెడ్డి ,బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కర్రోళ్ల చెంద్రయ్య, పోచారం సుధాకర్ రెడ్డి ,పోతర్ల అంబయ్య ,మునగపాటి నవీన్ గ్రామశాఖ అధ్యక్షుడు దుద్దు కృష్ణ యాదవ్, పిఏసిఎస్ కాడేమోని ప్రభాకర్, మోతిలాల్ ,రెవెళ్ల చెంద్రమౌళి ,వెంకటేష్ యాదవ్, సలీమ్ ఖాన్, హైమద్ ,మిద్దింటి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# యువతి అదృశ్యం కేసు నమోదు



మహేశ్వరం డిసెంబర్ 17 (నగరనిజం) :పహడిషరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ యువతీ అదృశ్యమైన సంఘటన చోటుచేసుకుంది, సిఐ గురువారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మహేశ్వరం మండలం సర్దార్ నగర్ గ్రామానికి చెందిన దేవర మాధవి లక్ష్మయ్యల కూతురు మౌనిక (19) ఇంటర్మీడియట్ వరకు చదువి ఇంట్లోనే ఉంటుంది ఈనెల 12వ తేదీన ఉదయం 10 గంటలకు కుటుంబ సభ్యులు బయటికి వెళ్లొచ్చే సరికి ఇంట్లో కూతురు కనిపించకపోవడంతో చుట్టుపక్కల ప్రాంతాల్లో బంధువుల ఇళ్లలో వెతికిన ఫలితం లేకపోవడంతో కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు, కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు, కల్వకుర్తి మండలం పంజాగూడ గ్రామానికి చెందిన జక్కుల హేమంత్ పై కుటుంబ సభ్యులు అనుమానం వ్యక్తం చేస్తున్నారని పోలీసులు తెలిపారు.

## కొత్తూర్ మున్సిపాలిటీ రిపోర్టర్ మధుసూదన్ గౌడ్ సోదరుడు వంశి గౌడ్ స్వామి ఆధ్వర్యంలో గురుస్వామి గిరీష్ నాయర్ సమక్షంలో పడిపూజ కార్యక్రమానికి హాజరైన మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాపరెడ్డి





షాద్నగర్ ప్రతినిధి డిసెంబర్ 17 నగర నిజం కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని రైల్వే స్టేషన్ రోడ్ లో రిపోర్టర్ మధుసూదన్ గౌడ్ సోదరుడు వంశి గౌడ్ స్వామి ఆధ్వర్యంలో గురుస్వామి గిరీష్ నాయర్ సమక్షంలో పడిపూజ అంగరంగ వైభవంగా నిర్వహించారు.హరిహర తనయుడు మణికంఠున్ని పంచామృతాలతో అభిషేకించారు.గణపతి, శివయ్య,అయ్యప్ప స్వామి చిత్రపటాలను తీరొక్కపూలతో అందంగా అలంకరించారు. పలువురు మాల దీక్ష స్వాములు అయ్యప్ప పాటలను ఆలపిస్తూ నృత్యాలు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాపరెడ్డి,మాజీ జెడ్పిటిసి మామిడి శ్యాంసుందర్ రెడ్డి,మాజీ ఎంపీపీలు శివశంకర్ గౌడ్,పిన్నింటి మధుసూదన్ రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎమ్మె సత్యనారాయణ హాజరై తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ప్రతిఒక్కరూ భక్తిభావం అలవర్చుకొని సన్మార్గంలో పయనించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గురు స్వాములు హరి జీవన్ స్వామి,నవపేట్ శేఖర్ గౌడ్ స్వామి,మాదారం నరసింహ గౌడ్ స్వామి,దేపల్లి అశోక్ గౌడ్ స్వామి,కుమారస్వామి గౌడ్ స్వామి,ఎర్రవెల్లి నాగరాజు చారి స్వామి,సోమ్లా నాయక్,దాసరి నరసింహ స్వామి,అల్వాల సురేష్ గౌడ్ స్వామి,నరేష్ గౌడ్ స్వామి, యువ నాయకుడు నవీన్ చారి,తుప్పర రవి, అయ్యప్ప స్వాములు తదితరులు పాల్గొన్నారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# లగచర్ల రైతులపై అక్రమ కేసులపై భూత్పుర్‌లో నిరసన

- రైతన్నలకు బేడీలు వేసి జైల్లో నిర్బంధించిన నిరంకుశ కాంగ్రెస్ ప్రభుత్వం
- దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం




డిసెంబర్ 17,(నగరనిజం ప్రతినిధి)కొడంగల్ నియోజకవర్గంలోని లగచర్ల రైతులపై అక్రమంగా కేసులు పెట్టి, వారిపైన థర్డ్ డిగ్రీ ప్రయోగించి జైళ్లలో నిర్బంధించి,రైతన్నల చేతులకు బేడీలు వేసిన కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ,అమానవీయ, అణిచివేత విధానాలకు నిరసనగా రైతన్నలపై నమోదు చేసిన అక్రమ కేసులను ఎత్తివేసి,వారిని వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ మహబూబ్ నగర్ జిల్లా భూత్పుర్ మున్సిపాలిటీ కేంద్రంలో స్థానిక బిఆర్ఎస్ నాయకులు గిరిజన సోదరులతో కలిసి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేసిన దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ యువ నాయకుడు మందడి సరోజ్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ బస్వరాజ్ గౌడ్ మరియు వివిధ గ్రామాల నుంచి వచ్చిన నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉపాధ్యాయులైన వేళ

- ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం




వికారాబాద్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 17 నగర నిజం :స్వయం పరిపాలన దినోత్సవం సందర్భంగా విద్యార్థులు ఒక్క రోజు ఉపాధ్యాయులుగా పాత్ర వహించి మిగతా విద్యార్థులకు పాఠాలు బోధించడం జరిగింది. మంగళవారం మర్పల్లి మండల పరిధిలోని పిలిగుండ్ల ప్రాథమికోన్నత పాఠశాలలో స్వయం స్వపరి పరిపాలన దినోత్సవాన్ని ప్రధానోపాధ్యాయుడు ఎం.డి మోసిన్, ఉపాధ్యాయులు సుప్రియ ల ఆధ్వర్యంలోఘనంగానిర్వహించారు.ఈ కార్యక్రమానికి పంచలింగాల్ ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కేశవులు, నర్సాపూర్ ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు షేక్ రహీమ, పిల్లిగుండ్ల ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు రఫీ, గ్రామ పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్, ఆదాబ్ హైదరాబాద్ దినపత్రిక పాత్రికేయుడు అరుణ్ రెడ్డి లు పాల్గొనడం జరిగింది. అంతేగాక ఈ మధ్యనే విడుదలైన జే.ఎల్ ఫలితాల్లో కేటగిరిలో 4 ర్యాంకు సాధించి జూనియర్ లెక్చరర్ ఉద్యోగం సాధించిన మోగులయ్య ను ఈ కార్యక్రమానికి ఆహ్వానించి సన్మానించడం జరిగింది. విద్యార్థులు ఎంఈఓ గా ప్రవీణ్, హెడ్మాస్టర్ గా గౌతం దేవ,వైస్ ప్రిన్సిపాల్ గా తరుణ్,ప్రవళిక, శివాని, శృతి, నిఖిత, , పీఈటీగా మణిక్రాంత్ పాల్గొని వారి వారి పాత్ర నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు ఎండి. మోసిన్ మాట్లాడుతూ..దీనివల్ల నిజ జీవితంలో కూడా సమాజంలో ఏ విధంగా ఉండాలనే విషయంలో స్వీయ అనుభవం ద్వారా విద్యార్థులకు స్వయంగా తెలుస్తుందని తెలిపారు. సమాజంలో విద్యార్థులను, సమాజాన్ని సరైన మార్గంలో ముందుకు తీసుకెళ్లడంలో ఉపాధ్యాయుని కృషి అనిర్వచనీయమైందని తెలిపారు.అనంతరం ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ...ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా విద్యార్థులు అన్నీ రంగాల్లో ముందుండటానికి ఉపయోగపడతాయని,ప్రతి రోజూ బ్లాక్ బోర్డు చాక్ పీస్ అని కాకుండా కొత్త విషయాలు నేర్చుకుంటారన్నారు.ఆహ్లాదకరమైన కార్యక్రమాల నిర్వహణ చేత విద్యార్థులపై ఒత్తిడి తగ్గిస్తాయని తెలిపారు. పిల్లలు క్రమశిక్షణతో ఉండి మంచిగా చదువుకోవాలని పాఠశాలకు రెగ్యులర్ గా రావాలని, మీయొక్క ప్రగతే ఉపాధ్యాయులకు అత్యధికంగా సంతోషం కలిగించే విషయమని ఈ సందర్భంగా విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు అందించారు.ఈ కార్యక్రమంలో అంగన్ వాడి టీచర్,తదితరులు పాల్గొన్నారు.

# యోగా కాంపిటేషన్లో రాష్ట్ర స్థాయికి ఎంపికైన మరికల్ రిషి హైస్కూల్ విద్యార్థులు





నారాయణపేట, డిసెంబర్ 17, (నగరనిజం): నారాయణపేట జిల్లాల్లో నిర్వహించినటువంటి సీఎం కప్పు పోటీలో మరికల్ రిషి హై స్కూల్ విద్యార్థులు యోగ కాంపిటీషన్లో రాష్ట్ర స్థాయికి శ్రీశాంత్ , నరేందర్ విద్యార్థులు ఎంపికైనారు. ఎంపికైన విద్యార్థులను పాఠశాల యాజమాన్యం అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సజ్జి, కరస్పాండెంట్ శ్రీకాంత్ రెడ్డి, ఉపాధ్యాయులు విష్ణువర్ధన్ రెడ్డి, నరేందర్, కురుమూర్తి, జ్ఞాన వినోద, పీఈటి బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# డోకూర్ గ్రామానికి చెందిన బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి

- బాధితుడికి మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లకు సూచన



డిసెంబర్ 17,(నగరనిజం ప్రతినిధి)మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర మండలం డోకూర్ గ్రామానికి చెందిన ఈరమోని ఆంజనేయులు మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని శ్రీ కృష్ణ న్యూరో హాస్పిటల్ లో అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందుతున్నారు. ఈ సమాచారం తెలుసుకున్న దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వరెడ్డి మంగళవారం రోజు ఆసుపత్రిలో వారిని పరామర్శించడం జరిగింది. అనంతరం వారి కుటుంబ సభ్యులను కలిసి మనో ధైర్యాన్నిచ్చారు. అనంతరం డాక్టర్లు ని కలిసి మెరుగైన చికిత్స అందించమని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో సింగల్ విండో చైర్మన్ డోకూర్ నరేందర్ రెడ్డి,మాజీ బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు శ్రీకాంత్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# హైడ్రా ఏర్పడక ముందు ఉన్న నిర్మాణాల జోలికి వెళ్లం

- హైడ్రా కూల్చివేతలపై కమిషనర్ రంగనాథ్ కీలక వ్యాఖ్యలు



హైదరాబాద్ డిసెంబర్ 17 (నగరనిజం న్యూస్ ) : హైడ్రా కూల్చివేతలపై కమిషనర్ రంగనాథ్ కీలక వ్యాఖ్యలు చేశారు. హైడ్రా ఏర్పడక ముందు ఉన్న నిర్మాణాల జోలికి వెళ్లం అని స్పష్టం చేశారు. ఈ ఏడాది జులై తర్వాత చేపట్టిన అక్రమ నిర్మాణాలను తప్పకుండా కూల్చివేస్తాం అని రంగనాథ్ హెచ్చరించారు. కూకట్‌పల్లి కాముని చెరువు, మైసమ్మ చెరువులను హైడ్రా కమిషనర్ రంగనాథ్ మంగళవారం పరిశీలించారు. సందర్భంగా రంగనాథ్ మాట్లాడుతూ.. గతంలో కట్టిన ఇండ్ల జోలికి హైడ్రా వెళ్లదు. ఆ ఇండ్లను ఎట్టి పరిస్థితుల్లోనూ హైడ్రా టచ్ చేయదు. హైడ్రా జులై నెలలో ఏర్పాటు అయింది. హైడ్రా ఏర్పాటైన తర్వాత నిర్మిస్తున్న అక్రమ కట్టడాలను తప్పకుండా కూల్చేయడం జరుగుతుంది. అనుమతి లేకుండా ఎఫ్‌టీఎల్‌లో నిర్మిస్తున్న కట్టడాలపై చర్యలు తప్పవు. గతంలో అనుమతి తీసుకుని, ఇప్పుడు కట్టుకున్న వాటి వద్దకు కూడా వెళ్లబోమని స్పష్టం చేశారు. ఇప్పుడు ఒక వేళ అనుమతి ఇచ్చినా.. అంగీకరించొద్దని ప్రభుత్వం స్పష్టం చేసింది. ప్రభుత్వ పాలసీలో భాగంగా చెరువులను కాపాడుతాం. ఎఫ్‌టీఎల్‌లో నిర్మాణాలను నివారించేందుకు హైడ్రా పని చేస్తుంది. ప్రజలు తప్పుడు ప్రచారాలను నమ్మొద్దు అని రంగనాథ్ సూచించారు.

# సికింద్రాబాద్ నియోజకవర్గ పద్మశాలి సమాజ్ అధ్యక్షుడిగా పూల మారుతి

- సభ్యుల కరతరద్వానాల మధ్య ఏకగ్రీవ ఎన్నిక



హైదరాబాద్ డిసెంబర్ 17 (నగరనినిజం న్యూస్ ) : సికింద్రాబాద్ నియోజకవర్గ పద్మశాలి సమాజ్ అధ్యక్షుడిగా పూల మారుతి ఏకగ్రీవంగా ఎన్నికైనారు.,మహేంద్ర హిల్స్ లోని శ్రీ జయగిరి లక్ష్మి నర్సింహ స్వామి దేవాలయం ఆవరణలోగ్రేటర్ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శి కల్లెపల్లి రాజు అధ్యక్షతన సికింద్రాబాద్ నియోజకవర్గ పద్మశాలి సమాజ్ సమావేశం జరిగింది.ఈ సమావేశం లో సికింద్రాబాద్ నియోజకవర్గ పద్మశాలి సమాజ్ అధ్యక్షుడిగా కల్లెపల్లి రాజు పూల మారుతి పేరును ప్రతిపాదించగా గ్రేటర్ వారాసిగూడ పద్మశాలి సంఘం అధ్యక్షుడు బొమ్మ నరేందర్ ఆమోదంతో అన్ని సంఘాల ప్రతినిధులు చప్పట్లతో స్వాగతించారు. బడుగు వీరయ్య, సంతోష్, వనం చంద్రమౌళి, స్వర్గం బాబురావు, మురళి, జయరాజ్, దోమల రాజు, గోలి జనార్ధన్, పెండం సంతోష్, బొమ్మ శ్రీధర్, అల్లి గోవింద్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా పూల మారుతి మాట్లాడుతు సికింద్రాబాద్ నియోజకవర్గ లో గ పద్మశాలిలను సంఘటిత పరిచి నియోజకవర్గం లో బలమైన శక్తి గా రూపొందించి తీర్చి దిద్దుతానన్నారు. ఈ నియోజకవర్గం లో పద్మశాలిలా జనాబా ఎక్కువని సరైన నాయకత్వం లేకపోవడం తో రాజకీయంగా, సామాజికంగా, ఆర్ధికంగా పద్మశాలిలు వెనుకబడి పోయారన్నారు. ప్రభుత్వం చేపట్టిన జనగణన అనంతరం సబ్యత్వ కార్యక్రామాన్ని చేపట్టనున్నట్లు తెలిపారు.

# బాసర క్షేత్రంలో ఘనంగా అధ్యాత్మిక ధార్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు

- గురువందనం..ఉత్తమ ఆధ్యాత్మిక భక్తి సేవా పురస్కారము ప్రదానం




బాసర డిసెంబర్ 17 (నగరనిజం న్యూస్): శ్రీ వాగ్దేవి సంస్కృత భారతి ఆధ్వర్యంలో బాసర క్షేత్రంలో శ్రీ జ్ఞాన సరస్వతి దేవాలయ సమీపములో శివయోగి నిర్మల అంబయ్య సిద్ధాంతి సిద్ధాశ్రమము (కోటి పార్థివలింగ స్తూప సహిత ద్వాదశ జ్యోతిర్లింగ మందిరము) మాసో త్సవం సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమములు, అధ్యాత్మిక ధార్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు వైభవం గా జరిగినవి. ముందుగా దీపారాధన,కలశస్థాపన, పుణ్యాహవచనము ,లక్ష్మీ గణపతి, వల్లి దేవసేన సమేత సుబ్రమణ్య, కోటి పార్థివ లింగ సహిత ద్వాదశ జ్యోతిర్లింగములకు మహా రుద్రాభిషేకము , కుంకుమార్చన ,గణపతి, నవగ్రహ ,రుద్ర ,సరస్వతి హెూమములు, భూదాన సంకల్ప పూజ, మరియు అన్నదానము ఘనంగా జరిగింది..సాంస్కృతిక కార్యక్రమములో జాతీయ అంతర్జాతీయ స్థాయిలో పేరు ప్రఖ్యాతులు పొందిన , కృషి నాట్య అకాడమి వ్యవస్థాపక అధ్యక్షులు , కూచిపూడి నాట్య గురువులు కాంతారావు మరియు తనిష్క మ్యూజిక్ అండ్ డ్యాన్స్ అకాడమి వ్యవస్థాపక అధ్యక్షులు భరత నాట్య గురువులు వి . మాధవి పవన కుమార్ ల శిష్య బృందం చేసిన నాట్య ప్రదర్శన శ్రోతలను ఆకట్టుకున్నది. ఈ సందర్భమూ గా మంచిర్యాల పట్టణ శ్రీ కన్యకాపరమేశ్వరి దేవా లయ ప్రధాన అర్చకులు, సంస్కృతాంధ్ర పండితులు, సాహితి వేత్త బ్రహ్మ శ్రీ వామన భట్ల బాలకృష్ణ శర్మ దంపతులకు గురువందనము నిర్వహించి ఉత్తమ ఆధ్యాత్మిక భక్తి సేవా పురస్కారము వాగ్దేవి సంస్కృత భారతి వ్యవస్థాపక అధ్యక్షులు శివ శ్రీనిర్మల సంధ్య అంబికానాథ శర్మ దంపతులు అందజేసినారు. ఉత్తమ ఆధ్యాత్మిక సేవ పురస్కార గ్రహీత బ్రహ్మ శ్రీ బాలకృష్ణ శర్మ సభలో మాట్లాడుతూ బాసర సరస్వతి క్షేత్రము లో ఈ పురస్కారం తీసుకోవడము ఆనందము గా మరియు గర్వము గా ఉన్నదని మరియు శివయోగి నిర్మల అంబయ్య సిద్ధాంతి సిద్ధాశ్రమములో వ్యయ ప్రయాసలకు ఓర్చి ప్రతి నెల మాసోత్సవము భాగము గా పూజ కార్యక్రమములు, సంగీత, సాహిత్య,నృత్య, ధార్మిక , ఆధ్యా త్మిక కార్యక్రమాలు నిర్వహించడం చాలా గొప్ప విషయమని ప్రశంసించారు. హైద్రాబాద్ కేంద్రీయ విద్యాలయ పిటర్డ్ ప్రిన్సిపాల్ ఏస్.పి కోటేశ్వర రావు సభా ధ్యక్షులు గా ఉండి సభ ను ఆద్యంతం ఆసక్తికరంగా నిర్వహించారు.ఆశ్రమ వ్యవస్థాపక అధ్యక్షులు శివశ్రీ నిర్మల అంబికానాథ శర్మ సభలో మాట్లాడుతూ 2025 జనవరి 19 న బాసర సరస్వతి క్షేత్రము లో శివయోగి నిర్మల అంబయ్య సిద్ధాంతి సిద్ధాశ్ర మ ములో మాసోత్సవము సందర్భమూ గా భరత నాట్య, కుచూపుడి నాట్య ప్రదర్శనలు నిర్వహించనున్నామని ఆసక్తి గల నాట్య గురువులు 9948332032 ఈ నెల 20 లోపు సంప్రదించి మీ సంస్థ పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు. హైదరాబాద్ వాస్తవ్యులు డి ఆంజనేయులు పద్మ, అభిషేక్ లావణ్య కామారెడ్డి వాస్తవ్యులు శ్రీనివాస్ రాజమణి దంపతులు తదితరులు పాల్గొన్నారు.

# బ్రాహ్మణులను ధన్వంతరి సంస్థ మోసం

- సిసిఎస్ ముందు ధన్వంతరి బాధితుల ఫోరమ్ ఆందోళన



హైదరాబాద్ డిసెంబర్ 17 (నగరనిజం న్యూస్) : సిసిఎస్ ముందు ధన్వంతరి బాధితుల ఫోరమ్ ఆందోళన చేపట్టింది. కోట్లాది రూపాయలు పెట్టుబడులు పెట్టించుకొని బ్రాహ్మణులను మోసం చేసిన ధన్వంతరి సంస్థ ఎండీ కమలాకర్ శర్మను కఠినంగా శిక్షించాలని ఫోరమ్ కన్వీనర్ గిరి ప్రసాద్ శర్మ డిమాండ్ చేశారు. జనవరి 15 లోగా బాధితులకు చెల్లించిన డబ్బులు ఇవ్వకపోతే సిసిఎస్ ను ముట్టడించడంతో పాటు కమలాకర్ శర్మపై దాడి చేస్తామని హెచ్చరించారు. వాయిదాల పేరుతో కోర్టులలో కేసును నీరుగార్చే ప్రయత్నం చేస్తున్నారని బాధితులు మండిపడ్డారు. పోలీసు అధికారులతో ఎండి కుమ్మక్కయ్యారని ఆరోపణలు చేశారు. ఈ విషయంలో బాధితులకు న్యాయం చేయడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జోక్యం చేసుకోవాలని డిమాండ్ చేశారు.ధన్వంతరి సంస్థ మోసం చేసిన వారిలో 3 వేల మంది బాధితులు ఉన్నారని, దాదాపు వెయ్యి కోట్ల కుంభకోణం జరిగిందని ఆరోపణలు చేశారు. అగ్రిగోల్డ్ కుంభకోణం కన్నా ఉమ్మడి రాష్ట్రంలో ధన్వంతరి పెద్ద కుంభకోణం అని తెలియజేశారు. ఈ ఫౌండేషన్ లో ఐఎస్ఎస్, ఐపిఎస్, ఐఎఫ్ఎస్ లను డైరెక్టర్లుగా నియమించుకొని అక్రమాలకు పాల్పడ్డారని ఆరోపించారు. ఈ ధన్వంతరీ ఫౌండేషన్ ని మూసివేయాలని బాధితులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సంస్థ ఎండి కమలాకర్ రకరకాలుగా మోసాలు చేశారని, పలు కేసులకు అనుమతి ఇవ్వాలని వాళ్లు కోరారు. లేడీ డైరెక్టర్ల బెయిల్ రద్దు చేయడమే కాకుండా సిసిఎస్ నుండి ఛార్జ్ షీట్ దాఖలు చేయాలని, లేనిచో జనవరి 15న కమలాకర్ శర్మను రోడ్డు మీదకు లాక్కొచ్చి భౌతిక దాడులకు దిగుతామని బాధితులు హెచ్చరించారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# కందులకు మద్దతు ధర ప్రకటించాలంటూ రైతుల ధర్నా

- రోడ్డుపై నిలిచిన వాహనాలు
- పేట జిల్లా కలెక్టర్ వచ్చేవరకు లేచేది లేదంటూ రోడ్డుపై కూసున్న రైతన్నలు



నారాయణపేట,డిసెంబర్ 17, (నగర నిజం ) :నారాయణపేట మార్కెట్ లో కందులకు మద్దతు ధర క్వింటాల్కు 12 వేల రూపాయలు ప్రకటించాలంటూ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గోపాల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం నారాయణపేట జిల్లా కేంద్రంలో రైతుల ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోమవారం నాడు నారాయణపేట జిల్లా కేంద్రంలోని మార్కెట్లో కందులకు 3000 రూపాయలు తగ్గించడంపై ఆందోళనలకు దిగినట్లు రైతులు హెచ్చరించారు. మార్కెట్లో ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తున్నారని రైతుల పట్ల చిన్నచూపు చూస్తున్నారని వారు ఆరోపించారు. రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందంటూ ఆయన విమర్శించారు. రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించే వరకు రోడ్డుపై నుంచి లేచేది లేదంటూ రైతులు దాదాపు నాలుగు గంటలపైగా ధర్నా కార్యక్రమాన్ని చేపట్టారు. పేట జిల్లా కలెక్టర్ వచ్చేవరకు ఇక్కడి నుండి వెళ్లిపోయేది లేదంటూ రోడ్డుపై రైతులు కూర్చున్నారు. చివరకు రోడ్డుపై వాహనాలు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. పేట ఆర్డీఓ రామచంద్రావు అక్కడికి చేరుకున్నారు. కందులకు మద్దతు ధర ప్రకటించే వరకు ధర్నా కార్యక్రమాన్ని విరమించబోమన్నారు. అదేవిధంగా పేట మార్కెట్ కమిటీ చైర్మన్ సదాశివారెడ్డి, మార్కెట్ కమిటీ అధికారులు క్వింటాల్కు అదనంగా 250 రూపాయలు ఇస్తామని ప్రకటించడంతోరైతులు శాంతించారు. ఈ ధర్నా కార్యక్రమం నాలుగు గంటల పాటు కొనసాగింది. పోలీసులు అక్కడికి చేరుకొని వాహనాలు ట్రాఫిక్ సమస్య లేకుండా చేశారు.

# గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని 4వ వార్డులో ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో ఇంటింటి సర్వే కార్యక్రమం



గజ్వేల్ ప్రజ్ఞాపూర్, డిసెంబర్, 16,(నగరనిజం): మున్సిపాలిటీ పరిధిలోని 4వ వార్డు చెందిన గజ్వేల్ పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఇది గాని శివులు ఆధ్వర్యంలో ఇందిరమ్మ కమిటీ సభ్యుల తో ఇంటింటి సర్వే కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఇది గాని శివులు మాట్లాడుతూ నర్సారెడ్డి గారి ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ కమిటీ ఇల్లు ఖాళీ స్థలం ఉన్న ప్రతి ఒక్కరికి 5 లక్షల ఆర్థిక సాయం చేసేదుకు ప్రభుత్వం ఈ స్కీమ్ ప్రవేశపెట్టిందని అన్నారు. ఇల్లు లేని నిరుపేదలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు .ఎలాంటి పైరవీలకుఅవకాశం లేకుండా నిజమైన అర్హులకు అందే విధంగా కృషి చేస్తాం అని తెలిపారు. గత ప్రభుత్వం 10 సంవత్సరాలలో ఏ ఒక్కరికి కూడా ఇలాంటి ఆర్థిక సహాయం చేయలేదు నిండు సభలో అసెంబ్లీ సాక్షిగా ఖాళీ స్థలం ఉన్న వారికి 5 లక్షల ఇస్తామని చెప్పి తదుపరి మాట మార్చి మూడు లక్షలు ఇస్తామని ప్రకటించి 10 సంవత్సరాల కాలం లో ఏ ఒక్కరి కూడా మూడు వేలు కూడా ఇవ్వకుండామోసం చేసినటువంటి గత ప్రభుత్వాన్ని ఓడించి, కాంగ్రెస్ ప్రభుత్వం మీద నమ్మకంతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఇచ్చిన మాట ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో4వ వార్డ్ కౌన్సిలర్ పంబాల అర్చన శివకుమార్,ఇందిరమ్మ కమిటీ సభ్యులు కోల్లూరి సత్యనారాయణ ,చీర్ల కృష్ణ ,సోం నాగరాణి, దామరకుంట సుష్మ , తదితరులు పాల్గొన్నారు.

# ఏపీజీవీబీ పేరు తెలంగాణ గ్రామీణ బ్యాంకుగా మార్పు

- తెలంగాణ గ్రామీణ బ్యాంకుగా ఖాతాదారులకు మెరుగైన సేవలు
- బ్యాంకు మేనేజర్ హర్షవర్ధన్ రెడ్డి



చౌటుప్పల్ డిసెంబర్ 17 (నగర నిజం) : కేంద్ర ఆర్థిక సేవల విభాగం ఆదేశానుసారం ఉమ్మడి అంధ్ర ప్రదేశ్ రాష్ట్రములోని మారుమూల గ్రామీణ ప్రాంతాలలో ఎన్నో బ్యాంకింగ్ సేవలు అందించిన ఆంధ్ర ప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ ఇక నుండి తెలంగాణ గ్రామీణ బ్యాంకు గా మారి రాష్ట్ర వ్యాప్తంగా ఖాతాదారులకు బ్యాంకింగ్ సేవలు అందిస్తుందని చౌటుప్పల్ మండలంలోని దండు మల్కాపురం ఏపీజీవీబీ బ్రాంచ్ మేనేజర్ కె హర్షవర్ధన రెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ఇప్పుడు తెలంగాణ గ్రామీణ బ్యాంక్ తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక బ్రాంచీలు ఉన్న బ్యాంక్ గా మారనుందని, కేంద్ర ప్రభుత్వం గ్రామీణ బ్యాంక్ లను అనుసంధానం చేసి ప్రతి రాష్ట్రానికి ఒకే గ్రామీణ బ్యాంక్ ఉండేలా చర్యలు తీసుకుందని మేనేజర్ హర్షవర్ధన్ రెడ్డి తెలిపారు. ఇందులో బాగంగా తెలంగాణ రాష్ట్రంలోని అంధ్ర ప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంకు శాఖలు,తెలంగాణ గ్రామీణ బ్యాంకు శాఖలు కలిపి తెలంగాణ గ్రామీణ బ్యాంకుగా మార్పు చేసే సమయంలో మన బ్యాంక్ సేవలు ఈ నెల 28 నుంచి 31 వరకు పూర్తిగా ఆగిపోనున్నాయని,నెట్ బ్యాంకింగ్, మొబైల్ బ్యాంకింగ్,యూపిఐ అనగా ఫోన్ పే, గూగుల్ పే ఇంకా కొన్ని సేవలు పూర్తిగా పనిచేయవని మేనేజర్ తెలిపారు. కావున మన బ్యాంక్ ఖాతాదారులు ముందుగా గమనించి ఈనెల 27 లోపు అత్యవసరమైన బ్యాంకింగ్ కార్య కలాపాలను నిర్వహించుకోవాలని మేనేజర్ తెలిపారు. బ్యాంకు సేవలు తిరిగి 1వ తేదీ జనవరి 2025 నుండి తెలంగాణ గ్రామీణ బ్యాంకుగా అన్ని రకాల సేవలు యధావిధిగా ఖాతాదారులకు అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ మార్పు సమయంలో కలిగే అసౌకర్యానికి చింతిస్తూ రేపటి మెరుగైన సేవల కోసం జరిగే ఈ మార్పుకి సహకరించ వలసిందిగా మేనేజర్ హర్షవర్ధన రెడ్డి ఖాతాదారులకు విజ్ఞప్తి చేసారు.

# మున్సిపల్ పరిధిలోని 6,7,12, వార్డులలో ఇందిరమ్మ కమిటీ సభ్యులతో ఇంటింటి సర్వే కార్యక్రమం

- కాంగ్రెస్ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వం
- గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్



గజ్వేల్ ప్రజ్ఞాపూర్, డిసెంబర్ ,16,(నగర నిజం): మున్సిపల్ పరిధిలోని 6, 7, 12 వ వార్డులలో స్థానిక ఇంద్రమ్మ కమిటీ సభ్యులతో కలిసి సర్వే జరుగుతున్న తీరును పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా సర్దార్ ఖాన్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మాటలతో కాదు చేతలలో చూపించే ప్రభుత్వమని ఎన్నికలలో ఇచ్చినటువంటి ఆరు గ్యారెంటీలలో ఇంద్రమ్మ గృహ నిర్మాణం కోసం ఐదు లక్షల రూపాయల రుణాలు ఇవ్వటానికి క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించడం జరుగుతుందని గతంలో కేవలం మాటలకే పరిమితమయ్యాయని అరచేతిలో స్వర్గం చూపించడం తప్ప వాళ్లు చేసింది ఏమీ లేదని పేర్కొన్నారు.ఓ పచ్చిపక్ష నాయకుడు మాట్లాడుతూ వాళ్ళ హయాంలో కట్టించిన ఎల్లప్పుడు రంగులు వేసి ఇస్తున్నామని చెప్పటం సిగ్గుపడాలి మీరు కట్టినట్టువంటి ఇళ్లను ఎందుకు పంచడానికి చేతకాలేదని ప్రశ్నిస్తున్నాం అలాగే యువతకు ఉద్యోగాల విషయంలో కూడా సిగ్గు లేకుండా మాట్లాడుతున్నారు వాళ్ల నోటిఫికేషన్లుకు ఎగ్జామ్స్ పెడుతున్నారని మాట్లాడడం చూస్తుంటే జాలి వేస్తుంది వాళ్లు గతంలో నోటిఫికేషన్ ఇచ్చి చేతులు దులుపుకోవడం తప్ప చేసింది ఏముందని ఫస్ట్ ఇస్తున్నాం నోటిఫికేషన్లు ఇచ్చి కోర్ట్ లలో కేసులు వేయించడం, పేపర్ లీకేజీలు చేయడం తప్ప ఉద్యోగ నియమాకాలు చేయాలని ధ్యాస వాళ్లకు లేక పాయ్ అదే రేవంత్ రెడ్డి సర్కార్ ఈరోజు చిత్తశుద్ధితో అన్ని పోటీ పరీక్షలు విజయవంతంగా నిర్వహించడం కొన్ని ఉద్యోగ నియామకాలు కూడా చేయడం జరిగిందని ఇంకా చేస్తూనే ఉంటామనిప్రతి సంవత్సరం ఉద్యోగ క్యాలెండర్ ఏర్పాటు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి దక్కింది. ఇంకనైనా ప్రతిపక్షాలు గాలి మాటలు మాట్లాడటం మానుకోవాలని పని చేసే రేవంత్ ప్రభుత్వాన్ని విమర్శిస్తే ప్రజల సరైన బుద్ధి చెప్తారని హెచ్చరిస్తున్నాం. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు గంగిషెట్టి రాజు, పట్టణ ప్రధాన కార్యదర్శి నక్క రాములు గౌడ్, గాడిపల్లి శ్రీనివాస్, నేత నాగరాజ్, అజ్గర్, చెప్పాలా శేఖర్, గాజుల శీను, సురేష్, అరుణ్, కృష్ణ, మహంకాళి చంద్రం, తదితరులు పాల్గొన్నారు.

# అడవి సత్యారం చెరువు ధ్వంసంపై తాసిల్దార్ కు ఫిర్యాదు

- నారాయణపేట జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షులు వాకిటి శ్రీనివాస్,



నారాయణపేట,డిసెంబర్ 17, (నగర నిజం):నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం మాగనూరు మండలం అడవి సత్కారం గ్రామంలో ఉన్న చెరువు కొంతమంది పెత్తందారులు ఆ చెరువు లోపల ఉన్న భూమిని ఆక్రమించాలనే వక్ర బుద్ధితో కొంతమందిని పావులుగా వాడుకొని ముదిరాజుల అస్తిత్వాన్ని దెబ్బతీస్తున్నారు, ఆ చెరువుకు ఉన్నటువంటి తూమును పూర్తిగా ధ్వంసం చేసి జెసిబి సాయంతో చెరువు కట్టను పూర్తిగా ధ్వంసం చేశారు, అదేవిధంగా చెరువులో నిలిచే నీటిని పూర్తిగా బయటకు వెళ్లే విధంగా పెద్ద ఎత్తున గోతి తీసి మొత్తం నీరును వాగు కు వెళ్లే విధంగా గోతితవ్వారు, ఇంత జరిగినా కూడా ఆ గ్రామంలో ఉండే కొంతమంది రాజకీయ నాయకులు వారికి వత్తాసు పలుకుతూ ముదిరాజులను అనుగతొక్కే ప్రయత్నం చేస్తున్నారని ఆ గ్రామంలో ఉన్న కొంతమంది మీడియాకు సమాచారం ఇచ్చారు, ఇట్టి విషయమై ముదిరాజ్ సంఘం నారాయణపేట జిల్లా అధ్యక్షులు వాకిటి శ్రీనివాస్ గత కొన్ని నెలల క్రితమే మాగనూరు తాసిల్దార్ కు వినతి పత్రం ఇచ్చారు, అనంతరం తాసిల్దార్ స్థానిక ఆరైను రెవెన్యూ అధికారులను అడవి సత్యారం చెరువు పై పూర్తి విచారణ జరిపి తనకు రిపోర్ట్ ఇవ్వాలని మండల రెవెన్యూ అధికారిని గ్రామానికి పంపారు, వారు పూర్తిగా గ్రామానికి వెళ్లి చెరువు పై ఉన్న పూర్తి వివరాలను అక్కడ అక్రమాలకు పాల్పడిన వారి వివరాలను తాసిల్దార్ కు విన్నవించారు, తాసిల్దార్ ఇరిగేషన్ శాఖ అధికారులకు వివరాలు అందించారు, అయినను ఇరిగేషన్ శాఖ అధికారులు సదరు రెడ్డిలతో కుమ్మక్కై ముదిరాజులను చెరువును ధ్వంసం చేసిన వారిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షుడు ఆరోపించారు, వెంటనే సదరు వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని లేదంటే ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని వారు హెచ్చరించారు,

# పేట మార్కెట్ దళారి వ్యవస్థపై విచారణ జరిపించాలి

- కమీషన్ల కోసం సిండికేట్ గా మారి రైతులను మోసం చేస్తరా?
- రైతులకు అన్యాయం జరుగుతుంటే జిల్లా కలెక్టర్ ఎం చేస్తున్నరు?
- రైతులు పండించిన కంది పంటకు గిట్టుబాటు ధర కల్పించాలి!
- బీఎస్పీ జిల్లా అధ్యక్షులు బొదిగెలి శ్రీనివాస్




నారాయణపేట,డిసెంబర్ 17, ( నగర నిజం):నారాయణ పేట వ్యవసాయ మార్కెట్ లో రైతులను మోసం చేస్తున్న దళారి వ్యవస్థపై తక్షణమే విచారణ జరిపి, దళారులపై చర్యలు తీసుకోవాలని బీఎస్పీ జిల్లా అధ్యక్షులు బొదిగెలి శ్రీనివాస్ డిమాండ్ చేశారు.బుధవారం నారాయణ పేట పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొందరు అధికార పార్టీ నాయకులు సిండికేట్ గా మారి వారి కమీషన్ల కోసం రైతులను మోసం చేస్తున్నారని ఆరోపించారు.ఒక్కరోజు వ్యవధిలోనే కందులకు 2000 వేల ధర తగ్గడం వెనక మతలబు ఏంటన్నారు? రైతులకు అన్యాయం జరిగి రొడ్డెక్కితే జిల్లా కలెక్టర్ గారు ఏం చేస్తున్నరని ప్రశ్నించారు.మార్కెట్ కమిటీ లో అధికార పార్టీ నాయకుల సిండికేట్ వ్యవహారాలపై కూడా విచారణ జరిపించాలన్నారు. రైతులకు తక్షణమే గిట్టుబాటు ధర కల్పించాలని, రైతుల ఆందోళన కార్యక్రమాలకు బీఎస్పీ పూర్తి మద్దతుగా ఉంటుందన్నారు.

# డాక్రా మహిళా సంఘాలకు ప్రభుత్వం చీరలు

- డాక్రా మహిళా సంఘాల సభ్యులకు కాంగ్రెస్ ప్రభుత్వం చీరలను పంపిన చేసినటువంటి ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం
- మున్సిపల్ ప్రజ్ఞాపూర్15వ వార్డు కాంగ్రెస్ పార్టీ నాయకురాలు ఊడేం సారిక శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.



గజ్వేల్ ప్రజ్ఞాపూర్ , డిసెంబర్, 16,(నగర నిజం):గజ్వేల్ పట్టణంలో మున్సిపల్ ప్రజ్ఞాపూర్15వ వార్డు కు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు ఊడేం సారిక శ్రీనివాస్ రెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడుతూ బతుకమ్మ చీరలకు బదులుగా స్వ శక్తి సంఘాల్లోని మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం చీరలను అందజేయనున్నట్లు ఆమె తెలిపారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలో సుమారు 610 మహిళా సంఘాలు ఉన్నాయని ప్రతి సంఘంలో ఉన్న సభ్యురాలికి ప్రభుత్వం చీరలను అందించడం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోపే మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500 కి గ్యాస్ సిలిండర్, మహిళా శ్రీనిధి పథకం ద్వారా ప్రతి డ్వాక్రా సంఘానికి 10 లక్షల రుణ సౌకర్యాలు అందిస్తున్నామన్నారు . అంతేకాకుండా ఇందిరమ్మ పథకం ద్వారా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం ఐదు లక్షల రూపాయల ఆర్థిక సహాయం అమలవుతున్నాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలనపై ఓర్వలేక ప్రతిపక్ష పార్టీలు కాంగ్రెస్ ప్రభుత్వం పై దుష్ప్రచారం చేస్తున్నాయని కాంగ్రెస్ పార్టీ నాయకురాలు ఊడేం సారిక శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు.



# రైతుల పక్షానే కాంగ్రెస్ పార్టీ

నారాయణపేట, డిసెంబర్ 17, ( నగర నిజం ):నిన్న నారాయణపేట వ్యవసాయ మార్కెట్ యార్డులో ప్రైవేట్ దుకాణాలలో కంది రేటు ఒక్కసారిగా పడిపోయింది. అని రైతులు ఖరీదు దారుల మీద నిరసన వ్యక్తం చేశారు. మంగళవారం కూడా మార్కెట్ యార్డు ముందు ధర్నా నిర్వహించారు. ఈ విషయం తెలుసుకున్న మార్కెట్ కమిటీ చైర్మన్ శివారెడ్డి గారు, మార్కెట్ అధికారులు నిన్నటి నుంచి రైతుల పక్షాన నిలబడి కొనుగోలు దారులతో చర్చలు జరిపారు. నిన్న చర్చలు సాగినా నిర్ణయం తీసుకోలేదు. మార్కెట్ కమిటీ చైర్మన్ శివారెడ్డి గారు ఈరోజు పొద్దున్నుంచి ఇప్పటిదాకా ఆర్డిఓ గారిని పిలిపించి కొనుగోలు దారులు, రైతులు మరియు రైతు సంఘాల నాయకులతో చర్చలు జరిపి నిన్న కందులు అమ్మిన రైతులకు క్వింటాలుకు 250 రూపాయలు పెంచి కొనుగోలు చేసే విధంగా కృషి చేశారు. రైతుల పక్షాన నిలబడి వారి బాగు కోసం కృషి చేయడం కేవలం కాంగ్రెస్ పార్టీ మరియు స్వయంగా రైతు అయిన ఏఎంసి చైర్మన్ శివారెడ్డికే సాధ్యం.

# శ్రీశ్రీశ్రీ పడమటి ఆంజనేయస్వామి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేసినటువంటి ప్రతి ఒక్కరికీ పేరు పేరునా ధన్యవాదాలు



- మఖ్తల్ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి

నారాయణపేట,డిసెంబర్ 17, ( నగర నిజం): పేట జిల్లాలోని మఖ్తల్ నియోజకవర్గ కేంద్రంలోని పడమటి ఆంజనేయ స్వామి జాతర ఉత్సవలకార్యక్రమం విజయవంతం కావడంలో సహకరించిన మున్సిపల్ శాఖ, పోలీసు శాఖ, నీటి పారుదల శాఖ, విద్యుత్ శాఖ, వైద్యారోగ్య శాఖ, రవాణా శాఖ, రెవిన్యూ శాఖ, దేవాదాయ శాఖ, ఇతర శాఖల అధికారులు, ధార్మిక సంస్థల ప్రతినిధులు, ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా సోదరులకు, స్వచ్ఛంద సేవా కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, అఖిల పక్ష నాయకులు, కార్యకర్తలు, జాతర విజయవంతానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ పేరు పేరునా ధన్యవాదాలు తెలిపారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# లగచర్ల రైతులపై కేసులు ఎత్తివేసి వారిని వెంటనే విడుదల చేయాలి

- మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి



చౌటుప్పల్ డిసెంబర్ 17 (నగర నిజం) : లగచర్ల రైతులపై అక్రమంగా కేసులు పెట్టి జైళ్లలో నిర్బంధించి, రైతన్నల చేతులకు బేడీలు వేసిన కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ,అమానవీయ, అణిచివేత విధానాలకు నిరసనగా రైతన్నలపై నమోదు చేసిన అక్రమ కేసులను ఎత్తివేసి,వారిని వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి చౌటుప్పల్ మండల కేంద్రంలోని వలిగొండ చౌరస్తాలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల మండలం మున్సిపాలిటీ నాయకులు సింగిల్విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు గిర్కటి నిరంజన్ గౌడ్,మాజీ జెడ్పిటిసి పెద్దింటి బుచ్చిరెడ్డి, బిఆర్టియు జిల్లా అధ్యక్షులు ఢిల్లీ మాధవరెడ్డి,మండల పార్టీ ఉపాధ్యక్షులు చిన్నం బాలరాజు కురుమ, యాట యోగానందం, మెట్టు మహేశ్వర్ రెడ్డి, మండల కార్యదర్శి అల్మాస్పేట కృష్ణ, మున్సిపాలిటీ కౌన్సిలర్ తాడూరి పరమేష్, ప్రధాన కార్యదర్శి గుండేబోయిన వెంకటేష్ యాదవ్, పట్టణ యువత అధ్యక్షులు తొర్పునూరి నరసింహ గౌడ్, సీనియర్ నాయకులు కొత్త పర్వతాలు యాదవ్, ముప్పిడి శ్రీనివాస్ గౌడ్, ఉడుగు మల్లేష్ గౌడ్, తూర్పుంటి యాదయ్య, మాజీ సర్పంచులు సుర్వి మల్లేష్ గౌడ్,కానుగు బాలరాజు,వెలువర్తి యాదగిరి,బత్తుల సింహాచలం,అతార్, పాషాచాంద్ పాషా, గంజి లింగేష్ నేత, చెవగోని మహేష్ గౌడ్,జానీ తదితరులు పాల్గొన్నారు.

# బాలికపై వీధి కుక్క దాడి తీవ్ర గాయం

- మెరుగైన చికిత్స కోసం జిల్లా ఆసుపత్రికి తరలింపు



నారాయణపేట, డిసెంబర్ 17, (నగర నిజం):నారాయణపేట జిల్లాలోనిమక్తల్ పట్టణంలోని రాఘవేంద్ర కాలనీలో మంగళవారం మధ్యాహ్నం రెండు గంటల ప్రాంతంలో గద్వాల పట్టణానికి చెందిన ఆరాధ్య ఆరు సంవత్సరాల బాలికను వీధి కుక్క కాటు వేయడంతో తీవ్ర రక్త గాయం అయింది ఈ సంఘటన సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి గద్వాల పట్టణానికి చెందిన సారిక శేఖర్ గౌడ్ దంపతులు తన కూతురు తో కలిసి పట్టణంలో రాఘవేంద్ర కాలనీలో ఉన్న తన బంధువుల ఆనంద్ గౌడ్ ఇంటి దగ్గరికి రావడం జరిగింది. తల్లిదండ్రులు బందులతో ఇంట్లో మాట్లాడుతుండగా చిన్నారి బాలిక ఇంటి ముందల ఉన్న వాకిట్లో ఆటాడుకుంటుండగా అటువైపు వచ్చిన వీధి కుక్క ఒక్కసారిగా బాలికపై దాడి చేసి కరవడం తో ఆ పాప ఎడమ కాలుకు తీవ్ర రక్త గాయం కావడంతో కాలనీవాసులు వెంటనే స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికౌా

# లగచర్ల బాధితులను వెంటనే విడుదల చేయాలి

- బీఆర్ఎస్వి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పి.రాజ్ కుమార్
- ఇబ్రహీంపట్నంలో అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేత




ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 17 ( నగరనిజం ) : లగచర్ల బాధితులపై ప్రభుత్వం నమోదు చేసిన కేసులను వెనక్కి తీసుకొని వారిని వెంటనే విడుదల చేయాలని బీఆర్ఎస్వీ రాష్ట్ర కార్యదర్శి పీ.రాజ్ కుమార్ డిమాండ్ చేశారు. మంగళవారం ఇబ్రహీంపట్నం నియోజకవర్గ కేంద్రంలో బీఆర్ఎస్వి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పి.రాజ్ కుమార్ మాజీ ఎంపీపీ పి.కృపేష్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బుగ్గరాములు, బీఆర్ఎస్ మున్సిపాలిటీ అధ్యక్షుడు అల్వాల వెంకట్ రెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ఆకుల యాదగిరితో కలిసి డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. అనంతరం నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...రైతులు తమ హక్కుల కోసం పోరాడుతున్నప్పుడు వారిపై అక్రమ కేసులు నమోదు చేసి, వారిపై థర్డ్ డిగ్రీ పద్ధతులు ప్రయోగించి, వారిని జైళ్లలో నిర్బంధించడం అన్యాయమని ఆగ్రహం వ్యక్తం చేశారు. అరెస్టు చేసిన రైతులను వెంటనే విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. రైతులకు న్యాయం జరిగే వరకు బీఆర్ఎస్ పార్టీ ఈ పోరాటాన్ని కొనసాగిస్తుందని వారు స్పష్టం చేశారు. రైతుల పట్ల రేవంత్ సర్కార్ అమలు చేస్తున్న అణచివేత విధానాలను ప్రజలందరూ ఖండించాలని వారు విజ్ఞప్తి చేశారు. వెంటనే లగచర్ల బాధితులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వీ నియోజకవర్గ అధ్యక్షుడు నిట్టు జగదీశ్వర్, ప్రచార కార్యదర్శి చింతకింది వీరేష్, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి భాస్కర్ రెడ్డి, నాయకులు కర్నే అరవింద్, సోప్పరి కరుణాకర్, మైసయ్య, వీరేష్, ప్రేమ్, రవి, బన్నీ, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల సర్వేను పారదర్శకంగా నిర్వహించాలి

- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 17 నగర నిజం :ఇందిరమ్మ ఇళ్ల సర్వేను పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులకు ఆదేశించారు. మంగళవారము కల్లెక్టరేట్ కార్యాలయం కాన్ఫరెన్సు హాలు నుండి కమిషనర్ లు, ఎం పి డి ఓ లతో జూమ్ మీటింగ్నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన వారికి లబ్ధి చేకూర్చేందుకు వీలుగా నిర్వహిస్తున్న మొబైల్ యాప్ సర్వే ను పకడ్బందీగా నిర్వహించాలని, ఎలాంటి పొరపాట్లకు తవు ఇవ్వకుండా నిర్వహించాలని అధికారులకు ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్ల కోసం ప్రజాపాలన సందర్భంగా దరఖాస్తులు చేసుకున్న లబ్ధిదారుల వివరాలను సర్వేయర్లు క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ, మొబైల్ యాప్ ద్వారా ఆన్లైన్లో నమోదు చేయాలనీ, . ఒక్కో దరఖాస్తుదారుడి వివరాలను నమోదు చేసేందుకు ఎంత సమయం పడుతోంది, రోజుకు సగటున ఎన్ని కుటుంబాల వివరాలు నమోదు చేస్తున్నారు, సర్వే సందర్భంగా క్షేత్రస్థాయిలో ఏమైనా ఇబ్బందులు ఎదురవుతున్నాయా? ఇప్పటివరకు ఎంతమంది వివరాలను సేకరించారు, ఆన్లైన్లో ఎన్ని వివరాలను అప్లోడ్ చేశారని అధికారులను కలెక్టర్ వివరాలు అడిగి, వారికి పలు సూచనలు చేశారు. ప్రభుత్వ మార్గదర్శకాలను తు.చ తప్పకుండా పాటిస్తూ, తప్పిదాలకు తావులేకుండా వివరాలను సేకరిస్తూ ఆన్లైన్ యాప్ లో నమోదు చేయాలని సూచించారు. పురాతన, శిథిలావస్థకు చేరిన పాతకాలం నాటి ఇళ్లలో నివాసం ఉంటున్న వారు ఎవరైనా వాటి స్థానంలో కొత్త ఇళ్లను నిర్మించుకునేందుకు ముందుకు వస్తే, అలాంటి వారి వివరాలను కూడా సర్వే యాప్ లో పొందుపర్చాలని అన్నారు. అర్హత కలిగిన కుటుంబాలకు ప్రభుత్వపరంగా లబ్ది చేకూరేందుకు వీలుగా వివరాల నమోదులో అవసరమైన అన్ని జాగ్రత్తలు పాటించాలని తెలిపారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ సుదీర్, అసిస్టెంట్ కలెక్టర్ ఉమా హారతి, డి ఆర్ డి ఎ శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# జిల్లాలోని ప్రతి వసతి గృహాలలో మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారం అందించాలి

- పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని అధికారులను ఆదేశించిన కలెక్టర్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 17 నగర నిజం : వికారాబాద్ జిల్లా లో ప్రతి హాస్టల్ లో పిల్లలకు త్రాగు నీరు, టాయిలెట్స్, లైట్స్, ఫ్యాన్ లు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలనీ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులకు ఆదేశించారు.మంగళవారం కలెక్టరేట్ కార్యాలయ కాన్ఫరెన్స్ హాలు నుండి ఎస్సి, ఎస్ టి, బీసీ, మైనార్టీ అధికారులు మరియు హాస్టల్స్ వార్డెన్ లతో సమావేశం నిర్వహించారు..ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా లో ఉండే ఎస్సి, ఎస్ టి, బిసి, బాలుర, బాలికలు హాస్టల్స్ లో ఉండే మేజర్, మైనర్ రిపేర్ పనులపై దృష్టి పెట్టాలని, పనులు ప్రారంభించి పూర్తి చేయాలనీ అన్నారు. ప్రతి హాస్టల్ లో పిల్లలకు అవసరమయ్యే త్రాగునీరు, టాయిలెట్స్, మైనర్ రిపేర్ పనులు, లైట్స్. ఫ్యాన్లు తప్పనిసరిగా పెట్టించాలన్నారు.ప్రతి హాస్టల్ వారీగామీరుఇచ్చిన అంచనా ప్రకారం నిధులు మంజూరు చేసాము. పనులపై ద్రుష్టి సారించి పూర్తి చేయాలనీ ఆదేశించారు. మేజర్, మైనర్ రిపేర్ పనులకు ముందు తర్వాత ఫోటోలు తప్పనిసరిగా పంపించాలన్నారు. హాస్టల్స్ లో విద్యార్థులకు మెనూ ప్రకారం వందాలన్నారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టాలన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉండే విదంగా పర్యవేక్షణ చేయాలనీ సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా అన్ని మండలాల వారిగా హాస్టల్స్ లో ఉండే సౌకర్యాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ సుదీర్, అసిస్టెంట్ కలెక్టర్ ఉమా హారతి, డి ఆర్ డి ఎ శ్రీనివాస్, ఎస్సి ,ఎస్టి, బిసి, గిరిజన మైనార్టీ సంక్షేమ అడిడ్కరులు సంబంధిత వార్డెన్లు పాల్గొన్నారు.

# 2024 డీఎస్సీ ఉపాధ్యాయులకు వేతనాలు చెల్లించాలి

- టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు గోపాల్ నాయక్




ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 17 ( నగరనిజం ) : 2024 డీఎస్సీ ఉపాధ్యాయులకు వెంటనే వేతనాలు చెల్లించాలని టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు గోపాల్ నాయక్ డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం డీటీఓ రంగారెడ్డి జిల్లా కార్యాలయంలో వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఉపాధ్యాయుల వేతనాలు చెల్లించాలని కోరారు. 2024 డిఎస్సీ ఉపాధ్యాయులకు వేతనాలు చెల్లించకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. గత మూడు నెలలుగా ఉపాధ్యాయులకు వేతనాలు అందడం లేదన్నారు. దీంతో కుటుంబాలు గడవక నానా అగచాట్లు పడుతున్నారని అన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి 2024 డీఎస్సీ ఉపాధ్యాయులకు వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటప్ప, జిల్లా కార్యదర్శులు కిషన్ చౌహన్, శంకర్ నాయక్, ఎఫ్ డబ్ల్యూఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ రాములయ్య, సోషల్ మీడియా జిల్లా సభ్యులు జహీర్, ఆజాద్, కృష్ణ, ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ఉప ముఖ్యమంత్రికి వినతి

- మక్తల్ ఎమ్మెల్యే శ్రీవాకిటి శ్రీహరి



నారాయణపేట, డిసెంబర్ 17, ( నగర నిజం):నూతనంగా ట్రాన్స్ ఫారం, విద్యుత్ లైన్, కరెంటు స్తంభాలు, కేబుల్స్, ఫీడర్స్ కొరకు నిధులు మంజూరు కై ఉపముఖ్యమంత్రి గౌరవ శ్రీ మల్లు భట్టి విక్రమార్క గారికి వినతిపత్రాన్ని అందజేశారు.పేట జిల్లాలోని మక్తల్ టౌన్,మక్తల్ మండలం, అమరచింత మండలం ఆత్మకూరు మండలాల్లో విద్యుత్ అంతరాయం కల్గకుండా కావలసిన సదుపాయాల అంశంపై బడ్జెట్ కేటాయించాలని కోరిన మక్తల్ నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి1సంవత్సర కాలంలో వడ్వాట్, పులి మామిడి, సంగం బండ, నాగల్ కడుమూర్, మేడపల్లి, రాయికోడ్ గ్రామాలకు నూతన సబ్ స్టేషన్ తీసుకొచ్చిన ఘనత ఎమ్మెల్యే గారిదిమక్తల్ నియోజకవర్గం కేంద్రంతో పాటు మక్తల్ ,అమరచింత ఆత్మకూరు మండలాల్లో విద్యుత్ సరఫరా లో అంతరాయం ఏర్పడినప్పుడు సామాన్య ప్రజలకు ఇబ్బందులు కల్గకుండా, అదేవిధంగా రైతులకు వ్యవసాయం కొరకు నూతన ట్రాన్స్ఫారం, విద్యుత్ లైన్ వైర్లు, కరెంటు స్తంభాల కొరకు దాదాపుగా 19కోట్ల బడ్జెట్ కేటాయించాలని మంగళవారము అసెంబ్లీ సమావేశాల సందర్భంగా ఉపముఖ్యమంత్రి గౌరవ శ్రీ మల్లు భట్టి విక్రమార్క ని కలిసి కోరడం జరిగింది, మక్తల్ టౌన్ లో ప్రత్యేకంగా విద్యుత్ అంతరాయం లేకుండా టౌన్ 3 ఫీడర్ మంజూరు కొరకు నిధులు కేటాయించమని ఎమ్మెల్యే గారు కోరడం జరిగింది, విద్యుత్ అంతరాయం కలగకుండా సామాన్య ప్రజలకు రైతన్నలకు ఉపశమనం కలిగించాలని విన్నవించారు, వెంటనే స్పందించిన ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క గారు నిధులు మంజూరి చేస్తానని భరోసా ఇచ్చారు, ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క గారికి ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి ధన్యవాదాలు తెలిపారు.

# జిల్లాలో అన్ని మున్సిపాలిటీల ప్రాపర్టీ టాక్స్ వసూలు వేగవంతం చేయాలని

- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు



వనపర్తి జిల్లా: నగర నిజం: వనపర్తి జిల్లాలో మంగళవారం నాడు కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్లో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్ తో కలిసి మున్సిపల్ కమిషనర్లతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలలో ప్రాపర్టీ టాక్స్ వసూలు వేగవంతం చేయాలన్నారు. పన్నులు కట్టని వారికి పోస్టు ద్వారా మరియు బిల్ కలెక్టర్ ల ద్వారా నోటీసులు పంపాలని ఆదేశించారు. వాటితో పాటు నీటి కులాయి పన్ను వసూలు కూడా వేగవంతం చేయాలన్నారు. నోటీసులతోపాటు వాట్సాప్ ల ద్వారా మెసేజ్లు కూడా పంపించాలని, అందులో డిజిటల్ పేమెంట్స్ చేయడానికి లింకును కూడా అందుబాటులో ఉంచాలన్నారు. ప్రాపర్టీ టాక్స్, నీటి కులాయి టాక్స్ వసూలు గురించి మున్సిపాలిటీ వాహనాల ద్వారా మైక్ లో అనౌన్స్మెంట్ కూడా చేయాలన్నారు. ఈ నెలాఖరులోపు అందరికీ నోటీసులు పంపడం పూర్తి చేయాలన్నారు. ఫిబ్రవరి ఒకటవ తేదీ నుంచి అన్ని మున్సిపాలిటీల్లో ప్రాపర్టీ టాక్స్ వసూళ్ల కోసం ప్రత్యేక క్యాంపులను ఏర్పాటు చేయాలన్నారు.అన్ని మున్సిపాలిటీలలో ప్రాపర్టీ టాక్స్ వసూళ్లకు నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలన్నారు. మున్సిపాలిటీలలో ట్రేడ్ లైసెన్స్ కలెక్షన్స్ కూడా పెంచాలని సూచించారు. ఈ విషయంలో సీరియస్ గా పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. అదేవిధంగా బడ్జెట్ సమావేశాలకు సంబంధించి బడ్జెట్ కాపీలను డ్రాఫ్ట్ చేసి సమర్పించాలని ఆదేశించారు.ప్రతి బుధవారం రివిజన్ మేళా అన్ని మున్సిపాలిటీల పరిధిలో ప్రతి బుధవారం రివిజన్ మేళా నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ రివిజన్ మేళా ద్వారా ప్రజలకు అనేక రకాల సేవలు అందుబాటులో ఉంచాలని సూచించారు. రివిజన్ మేళా ద్వారా ప్రజలు ఎవరైనా ప్రాపర్టీ పేరు మార్పు గాని, మ్యూటేషన్ సేవలు గాని, ఇంటి నంబర్ కేటాయింపు లేదా మార్పు వంటి మొదలైన సేవలు పొందవచ్చని విజ్ఞప్తి చేశారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. సమావేశంలో మునిసిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# లగచర్ల బాధితులను వెంటనే విడుదల చేయాలి

**• కొల్లాపూర్ నియోజకవర్గ లోని అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం**



నాగర్ కర్నూలు జిల్లా: నగర నిజం: కొల్లాపూర్ నియోజక వర్గం గత 35, రోజుల కిందట కోడంగల్ నియోజకవర్గం లగచర్ల గ్రామంలో ఫార్మా కంపెనీ విషయంపై కాంగ్రెస్ ప్రభుత్వం గిరిజన దళిత భూములు గుంజుకుంటుంటే దళిత గిరిజన బిడ్డలైనవాళ్ళు మా భూములు మాకే కావాలి అంటూ ఒకే ఒక్క నీనాదంతో అక్కడికి వచ్చిన ఆఫీసర్లను మానవిత దృక్పథంతో మా భూములు మాకే దక్కాలంటూ మా భూములు మాకేననీ తిరగబడ్డా గాణామా పోరు తెలంగాణమా అంటూ, వాళ్లతో గొడవ దిగి తోసి పుచ్చుకున్నారే తప్ప అక్కడ గొడవ ఏమి జరగలేదు అక్కడ గొడవ జరిగిందని, రేవంత్ రెడ్డి తన తమ్ముళ్లకు వత్తాసు పలుకుతూ ఆ గిరిజన దళిత బిడ్డలను పోలీసువారిచే అక్రమంగా అరెస్టు చేయించి, జైలుకు పంపి వాళ్లను, థర్డ్ డిగ్రీ వాళ్లపై ప్రయోగించి ఇష్టం వచ్చినట్టు కొట్టి నాన రకాలుగా ఇబ్బందులు పెట్టి వాళ్లను అంటే రైతులను కోర్టుకు హాజరు పరిచే సమయంలో నీ ఛాతి నీచంగా వాళ్ల చేతులకు సంకెళ్లు వేసి కోర్టుకు హాజరు పరచడం, కాంగ్రెస్ ప్రభుత్వం మొండి వైఖరికి నిరసనగా మంగళవారం నాడు కొల్లాపూర్ పట్టణంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. కాబట్టి రేవంత్ ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి అక్రమంగా అరెస్టు చేసిన దళిత గిరిజన బిడ్డలను బేశరత్తుగా విడుదల చేయాలని, వారి మీద పెట్టిన కేసులను పూర్తిగా కొట్టివేయలని, కాబట్టి ఇప్పటికేన రైతులను మీ ప్రభుత్వానికి రైతుల మీద ప్రేమ ఉంటే, వాళ్లపై పెట్టిన కేసులు పూర్తిగా కొట్టివేసి, వాళ్లను తక్షణమే విడుదల చేయాలని కొల్లాపూర్ నియోజక వర్గ భారత రాష్ట్ర సమితి తరపున కాంగ్రెస్ ప్రభుత్వానికి ముఖ్యమంత్రి కి డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ సాక్షిగా వారికి వినతిపత్రం సమర్పించి, మీ నయవంచన ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది

# సీఎం కప్ 2024 జిల్లాస్థాయి క్రీడా పోటీలను ప్రారంభించిన తెలంగాణ స్పోర్ట్స్ అతారిటి చైర్మన్ శివసేన రెడ్డి







వనపర్తి జిల్లా: నగర నిజం: రాష్ట్ర వ్యాప్తంగా వనపర్తి జిల్లాలోని సీఎం కప్ 2024 జిల్లా స్థాయి పోటీల్లో భాగంగా మంగళవారం నాడు వనపర్తి జిల్లా కేంద్రంలో ప్రభుత్వం బాలుర కళాశాలలో నిర్వచించిన పోటీలను ప్రారంభించిన తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి సమావేశం లో మాట్లాడుతు గ్రామీణ క్రీడా రంగాన్ని బలోపేతం చేసే దిశగా నిర్వహిస్తున్న ఈ సీఎం కప్ పోటీలలో రాష్ట్రవ్యాప్తంగా 2 లక్షల మంది యువ క్రీడాకారులు పాల్గొంటున్నారని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా అడిషనల్ కలెక్టర్ సంచిత గంగ్వార్, తో పాటు వివిధ శాఖల అధికారులు మరియు వనపర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ కౌన్సిలర్ బ్రహ్మం కాంగ్రెస్ యూత్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# కొండాపూర్‌కు చెందిన 144 సర్వేలోగల 11.37 గుంటల భూమిని పై క్షేత్రస్థాయిలో విచారణ



మెదక్ బ్యూరో/ నగర నిజం: మనోహరాబాద్ మండలం కొండాపూర్‌కు చెందిన 144 నంబర్ గల 11.37 గుంటల భూమిని కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు అక్రమంగా రిజిస్ట్రేషన్ చేశారని కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఈ విషయంపై కలెక్టర్ రాహుల్ రాజ్ స్పందిస్తూ.. నిజానిజాలు బయటకు తీసేందుకు కమిటీ వేస్తామని హామీ ఇచ్చారు. అడిషనల్ కలెక్టర్ నగేష్, మెదక్ ఆర్డీఓ, నర్సాపూర్ ఆర్డీవో, హవేలి ఘణపూర్ తహసీల్దార్ శంకరం పేట్ రాయ్ ఐదుగురు సభ్యులతో కమిటీగా ఏర్పడి మంగళవారం కొండాపూర్ గ్రామంలో సర్వే నంబర్ 144ను పరిశీలించారు. అన్ని రికార్డులను పరిశీలించి క్షేత్రస్థాయిలో విచారణ చేసి కలెక్టర్‌కు స్పష్టత ఇస్తామన్నారు. పట్టా భూమి లేదా ప్రభుత్వ భూమి కరీజ్ భూమి అని కలెక్టర్ కి నివేదిక అందిస్తామని కమిటీ సభ్యులు మీడియాతో తెలిపారు ఈ కార్యక్రమంలో మనోరబాద్ తాసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి, ఆర్ఐ దీక్షిత్, సిబ్బంది పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్లు సర్వే త్వరగా పూర్తి చేయాలి

**• విద్యార్థులకు నాణ్యమైన భోజనం వడ్డించాలి**

**• పెద్దమందడి మండలంలో సందర్శించిన అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్**



వనపర్తి జిల్లా: నగర నిజం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వేను త్వరగా పూర్తి చేయాలని, సర్వేలో తప్పులు లేకుండా చూసుకోవాలని అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్ ఆదేశించారు.మంగళవారం నాడు పెద్దమందడి మండలం, వెల్టుర్ గ్రామంలో జరుగుచున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వేను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఒక్కో సర్వేయర్ రోజుకు కనీసం 25 ఇళ్ళు పూర్తి చేయాలని ఆన్లైన్ లో డేటా నింపేటప్పుడు తప్పులు చేయవద్దని సిబ్బందిని సూచించారు. అనంతరం వెల్టుర్ లో అంగన్వాడీ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. అంగన్వాడీ కేంద్రంలో పిల్లల సంఖ్య, స్టాక్ రిజిస్టర్ ను తనిఖీ చేసారు. అనంతరం మహాత్మ జ్యోతిభా పులే బి.సి రెసిడెన్షియల్ పాఠశాలను సందర్శించారు. మెస్ కమిటీ ఏర్పాటు చేశారా లేదా అని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆహార నిల్వల స్టాక్ ను పరిశీలించిన అదనపు కలెక్టర్ విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేసారు. భోజనం నాణ్యతతో పాటు మెనూ ప్రకారం చేసి పిల్లలకు వద్దించాలని, పారులిశుద్యం విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.పెద్దమందడి తహసిల్దార్ సరస్వతి, ఇన్చార్జి ఎంపీడీఓ పుష్ప, ఉపాధ్యాయులు, పంచాయతీ సెక్రటరీ తదితరులు అదనపు కలెక్టర్ తోపాటు పాల్గొన్నారు.

# ఆంగన్వాడీ లకు పెండింగ్ వేతనం చెల్లించాలి సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఏ. మహేందర్ రెడ్డి



మెదక్ బ్యూరో/ నగర నిజం : అంగన్వాడి ఉద్యోగులకు పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఏ. మహేందర్ రెడ్డి డిమాండ్ చేశారు. అంగన్వాడీ టీచర్స్,అయలకు మినీ టీచర్స్ ను మెయిన్ టీచర్ గా గుర్తించిన నేటికి పెరిగిన వేతనం అమలు కావడం లేదు. కావున వెంటనే పెరిగిన వేతనాన్ని అమలు చేయాలని పెండింగ్ వేతనం చెల్లించాలి.ఈ సందర్భంగా మనోహరబాద్ స్థానిక విలేకరులతో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఏ. మహేందర్ రెడ్డి మాట్లాడుతూ టీచర్స్ కి, ఆయాలకు డిసెంబర్ 16 దాటినా నేటికి నవంబర్ జీతం రాక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. తక్కువ వేతనంతో రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించిన అనేక రకాల పనులు చేస్తున్న సకాలంలో వేతనం ఎందుకు చెల్లించడం లేదన్నారు.ఆరు నెలలు నుంచి బకాయి ఉన్న గ్యాస్ బిల్, అద్దెకిరాయి, కూరగాయల బిల్లులు, ఈవెంట్స్ బిల్లు లు చెల్లించాలని కోరారు.

# తూప్రాన్ కు చేరుకున్న గోరక్ష పాదయాత్ర




మెదక్ బ్యూరో/నగర నిజం: తూప్రాన్, డిసెంబర్,17.కాశి నుండి కన్యాకుమారి వరకు ప్రారంభమైన గోరక్షా మహా పాదయాత్ర మంగళవారం తూప్రాన్ పట్టణానికి చేరుకుంది. ఈ గోరక్షా మహా పాదయాత్ర ప్రతినిదులు మాట్లాడుతూ ఈ గోరాక్షా మహా పాదయాత్ర 77 రోజులు, 9 రాష్ట్రాలు కలుపుతూ దాదాపు 2, 500 కిలోమీటర్లకు పైగా గోరక్ష సర్వజగద్రక్ష అంటూ గో రక్ష, భూ రక్ష, దేశ ప్రజలందరి రక్ష అంటూ హైందవులు జాగృతం చేసి వారిలో చైతన్యం నింపి ముందుకు సాగడమే గో రక్ష మహా పాదయాత్ర లక్ష్యం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బజారు రూపేష్ గురుస్వామి, వైస్ చైర్మన్ నందాల శ్రీనివాస్ స్వామి, భూమన్నగారి జానకిరామ్ గౌడ్, జంగంపేట సాయిబాబా గౌడ్, అర్.మహేష్ గౌడ్, ఎపురి రాజు భాయ్యా, నర్సోజీ, వార్త కుమార్, సీనియర్ జర్నలిస్ట్ డాక్టర్ జానకిరామ్, సామల అశోక్ కుమార్, శ్యాం సుందర్ రెడ్డి, నాగరాజు, చకిలం సంతోష్ గుప్త, గెంట్యాల నాగరాజు, తాటి వెంకటేశం, తాటి విఠల్, బంధం చంద్రం గుప్త తోపాటు అయ్యప్ప స్వాములు, భక్తులు, అభిమానులు నాయకులు, అర్.ఎస్.ఎస్, విశ్వహిందూ పరిషత్, భజరంగ్ దళ్, హిందూ వాహిని, ఏ.బి.వి.పి, బిజెపి, యువమోర్చ నాయకులు, కార్యకర్తలు అభిమానులు మంగళ హారతులతో భారీ ఎత్తున మహిళలు పాల్గొన్నారు.

# తూప్రాన్ పట్టణంలో ఎల్లమ్మ కళ్యాణానికి హాజరైన మైనంపల్లి హనుమంత్ రావు



మెదక్ బ్యూరో/నగర నిజం: తూప్రాన్, డిసెంబర్, 17. తూప్రాన్ పట్టణంలోని ఎల్లమ్మ కమాన్ లో భూమన్నగారి వంశస్తులు నిర్మించిన రేణుకా ఎల్లమ్మ తల్లి దేవాలయంలో మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా వేధ బ్రాహ్మణుల మంత్రోచ్చారణ మధ్య అత్యంత వైభవంగా కనుల పండువగా శ్రీ రేణుకా ఎల్లమ్మ జమదగ్ని మహర్షి కల్యాణంను బ్రహ్మశ్రీ సోమయాజులు రవీంద్ర శర్మ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. అనంతరం మహిళా భక్తులు అమ్మవారికి ఒడి బియ్యం పోసి మొక్కులు తీర్చుకున్నారు. అలాగే అమ్మ వారికి బోనం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మైనంపల్లి హన్మంతరావు తోపాటు మెదక్ జిల్లా డీసీసీ అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్, మాజీ ఎంపిపి నక్కా ప్రభాకర్ గౌడ్, చిట్కుల మహిపాల్ రెడ్డి, నేత మహేందర్ రెడ్డి, కుమ్మరి రఘుపతి, యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ శశిభూషణ్ రెడ్డి, వెంగలి సత్యనారాయణ, గౌతమ్ గౌడ్, ఫ్యాక్స్ చైర్మన్ మెట్టు బాలకృష్ణ రెడ్డి, చెట్ల గౌరారం శ్రీహరి గౌడ్, కొక్కొండ కాశి రెడ్డి, ఘనపూర్ వెంకటేష్ యాదవ్, బాబినాయుడు, పోతరాజు ధన్ రాజు, బియానీ తిరుపతి రెడ్డి, మనోహరాబాద్ జావేద్, హజర్ , సమీర్ , రేణుకా ఎల్లమ్మ దేవాలయ ధర్మకర్తలు భూమన్నగారి నందంగౌడ్, శ్రీకాంత్ గౌడ్, సహదేవ్ గౌడ్, జానకిరామ్ గౌడ్, సాయి గౌడ్, శంకర్ గౌడ్, శివ గౌడ్ తోపాటు భారీ ఎత్తున మహిళా భక్తులు పాల్గొన్నారు.

# కడుకుంట్ల గ్రామం నుంచి పెద్దగూడెంకు బీటీ రోడ్డు ప్రారంభం

**ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపిన గ్రామాల ప్రజలు**



వనపర్తి జిల్లా: నగర నిజం:వనపర్తి నియోజకవర్గంలో వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి ఆదేశాల మేరకు కడుకుంట్ల గ్రామం నుంచి పెద్దగూడెం వరకు నూతన బీటీ రోడ్డును పునర్ ప్రారంభించడం జరిగింది గత ప్రభుత్వంలో నిర్లక్ష్యం వల్ల పెయింటింగ్ లో ఉన్న బీటీ రోడ్డు పనులను వనపర్తి మండల అధ్యక్షులు నక్క రవి కిరణ్ వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డి గారి దృష్టికి తీసుకువెళ్లగా ఎమ్మెల్యే వెంటనే స్పందించి పెండింగ్లో ఉన్న బీటీ రోడ్డు పనులను వెంటనే ప్రారంభించాలని ఆదేశాలు ఇవ్వడం జరిగింది కాంట్రాక్టర్ స్పందించి బీటీ రోడ్డు పనులను పునర్ ప్రారంభించడం జరిగింది బీటీ రోడ్డు పనులను ప్రారంభించినందుకు కడుకుంట్ల మరియు పెద్దగూడెం గ్రామస్తులు వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డి గారికి సంతోషం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షులు రాములు గౌడ్ బీచుపల్లి పురేందర్ తిరుమలేశు విష్ణు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ శ్రీ శ్రీ అయ్యప్ప స్వామి పడిపూజ కార్యక్రమంలో హాజరైన మక్తల్ ఎమ్మెల్యే





నారాయణపేట,డిసెంబర్ 17, ( నగర నిజం ):కల్లు గీత సంఘం చైర్మన్ నాగరాజ్ గౌడ్ గారి స్వగృహంలో ఏర్పాటు చేసిన శ్రీ అయ్యప్ప స్వామి పడిపూజ కార్యక్రమంలో పాల్గొన్న మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు డా. వాకిటి శ్రీహరి , ఎన్ ఆర్ ఐ సెల్ కోర్ కమిటీ సభ్యులు పోలీస్ చంద్రశేఖర్ రెడ్డి గారు, కాంగ్రెస్ నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి, మరియు ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ శ్రీ శ్రీ గునుముకుల కడప రాయుడు స్వామిని దర్శించుకున్న శివ కుమార్ రెడ్డి




నారాయణ పేట, డిసెంబర్ 17,( నగర నిజం): నారాయణపేట జిల్లాలోని ధన్వాడ మండల పరిధిలోని గునుముకుల గ్రామంలో వెలిసిన శ్రీ శ్రీ శ్రీ కడప రాయుడు స్వామిని మంగళవారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కుంభం శివకుమార్ రెడ్డి దర్శించుకున్నారు. అనంతరం స్వామివారికి పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం స్వామివారికి పూజా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం దేవాలయం ఆవరణలో మొక్కులు నాటే కార్యక్రమం నిర్వహించారు. అనంతరం దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో శివకుమార్ రెడ్డికి శాలువాలతో ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నారాయణపేట జిల్లా నాయకులు సూర్య మోహన్ రెడ్డి, పూజారి నాగార్జున, కాంగ్రెస్ పార్టీ ధన్వాడ మండల అధ్యక్షులు కావలి నరహరి, మరికల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బేలగుంది వీరన్న,మండల నాయకులు కే సూర్య ప్రకాష్, రాకుండా మాజీ సర్పంచ్ నరహరి, మరికల్ గ్రామ మత్స్య కార్మిక సంఘం ఉపాధ్యక్షులు జంగిడి శ్రీనివాసులు,పి రాఘవేంద్ర, కురువ గోవర్ధన్,టైసన్ రాఘవేంద్ర, గజ్జలమ్మ గద్ద జంగిడి రాజు, చెన్నయ్య,అన్వర్, సత్యన్న, గోపాల్, గుపనర్సింలు తదితరులు పాల్గొన్నారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# పట్టపగలే వెలుగుతున్న వీధి దీపాలు





మనోహరాబాద్ డిసెంబర్ 17 (నగర నిజం ప్రతినిధి వెంకట్ రెడ్డి) మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలంలోని పలు గ్రామాల్లో పట్టపగలే వీధి దీపాలు వెలుగుతున్నాయి. ఇలా పగటిపూట వీధిదీపాలు వెలిగితే విద్యుత్ దీపాలు పాడవుతాయని పలువురు గ్రామస్తులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. పలుచోట్ల విద్యుత్ స్తంభాలకు స్విచ్లు ఉన్నప్పటికీ పనిచేయటం లేదని. మరికొన్ని చోట్ల స్విచ్చులు లేక 24గంటల పాటు దీపాలు వెలుగుతూనే ఉన్నాయని దీని కారణంగా గ్రామపంచాయతీలకు విద్యుత్ బిల్లుల మోత మోగుతుందని స్థానికులు వాపోతున్నారు. ఇట్టి విషయంపై వెంటనే సంబంధిత శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.

## ఘనంగా ప్రారంభమైన జిల్లా సీఎం కప్ - 2024 క్రీడాకారులతో క్రీడా ప్రతిజ్ఞ చేయించిన జిల్లా కలెక్టర్.



నాగర్ కర్నూల్ జిల్లా డిసెంబర్ 17 (నగరనిజం ప్రతినిధి ఎర్రం నాగేంద్రం) నాగర్ కర్నూల్ పట్టణంలో జిల్లా పరిషత్ బాలుర హైస్కూల్ గ్రౌండ్ నందు నిర్వహిస్తున్న జిల్లా స్థాయి సీఎం కప్ క్రీడా పోటీలను జిల్లా ఎస్పీ వైభవ్ గైక్వాడ్ రఘునాథ్, తో కలిసి, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, ప్రారంభించారు.. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి జెండాను ఎగరవేశారు. జిల్లాలోని వివిధ మండలాల నుండి వచ్చిన, ఎన్సిసి విద్యార్థుల, క్రీడాకారుల నుండి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ... జిల్లా స్థాయి సీఎం కప్ క్రీడా పోటీలను డిసెంబర్ 17 2024 నుండి డిసెంబర్ 20 వరకు నాగర్ కర్నూల్ జిల్లాలో నిర్వహిస్తున్నామని తెలిపారు. గ్రామస్థాయి నుండి రాష్ట్రస్థాయి వరకు ప్రతిభ ఉన్న క్రీడాకారులను గుర్తించి, జాతీయ, అంతర్జాతీయ స్థాయి క్రీడలలో రాణించే విధంగా శిక్షణ ఇవ్వడమే సీఎం కప్ క్రీడా పోటీల ముఖ్య ఉద్దేశ్యం అని అన్నారు. జిల్లా స్థాయి సీఎం కప్ క్రీడా పోటీలకు 20 మండలాలు ,4 మునిసిపాలిటీల నుండి క్రీడా కారులు పాల్గొనడం జరిగిందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో నైపుణ్యం ఉన్న క్రీడాకారులు ఎంతో మంది ఉన్నారని వారికి అవకాశాలు లేక వారి ప్రతిభ ప్రపంచానికి తెలియకుండా పోయిందన్నారు. గ్రామీణ ప్రాంత క్రీడాకారులలో ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీసి వారిని జాతీయ అంతర్జాతీయ క్రీడాకారులు రూపొందించడం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సీఎం కప్ క్రీడా పోటీలను నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. క్రీడలు మానసిక ఉల్లాసానికి, శరీర దృఢత్వానికి, క్రమశిక్షణకు, తోడ్పడుతాయన్నారు. క్రీడల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు చదువులో కూడా ప్రతిభ కనబరుస్తారన్నారు. ప్రతి ఒక్కరూ చదువుతోపాటు వారికి ఇష్టమైన ఏదో ఒక క్రీడలు రాణించాలని కలెక్టర్ సూచించారు. క్రీడాకారులు గెలుపు ఓటములను సమంగా స్వీకరించాలన్నారు. గెలుపుతో పొంగిపోవద్దని ఓటమితో కృంగిపోవద్దని గెలుపు కోసం ప్రయత్నించాలని కలెక్టర్ విద్యార్థులకు సూచించారు. జాతీయస్థాయి క్రీడలలో పాల్గొని జిల్లాకు ఎక్కువ పథకాలు తేవడమే ముఖ్యఉద్దేశమని అన్నారు. క్రీడాకారులకు జిల్లా నుండి అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేశారు. నాగర్ కర్నూల్ ఊరుకొండ జట్ల మధ్య టాస్ వేసి ఖో ఖో పోటీలను ప్రారంభించిన జిల్లా కలెక్టర్,జిల్లా ఎస్పీ వైభవ్ గైక్వాడ్ రఘునాథ్, మాట్లాడుతూ... గ్రామీణ మండల స్థాయిలో విజయం సాధించి జిల్లా స్థాయిలో పాల్గొంటున్న క్రీడాకారులు జాతీయ అంతర్జాతీయ స్థాయిల్లో జిల్లా ఖ్యాతిని పెంపొందించాలని అధిక మొత్తంలో జిల్లాకు పథకాలు సాధించి పెట్టాలని తెలియజేశారు. ఈ టోర్నమెంట్ ముఖ్య ఉద్దేశం గ్రామీణ యువతలోని ప్రతిభను వెలికితీయడం. ప్రతిభావంతులను రాష్ట్ర, జాతీయ స్థాయికి తీసుకెళ్లడం ద్వారా దేశానికి పతకాలు సాధించడమే ప్రభుత్వ లక్ష్యం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ మున్సిపల్ చైర్ పర్సన్ కల్పన భాస్కర్, డి వై ఎస్ ఓ సీతారాం నాయక్, డిఎస్పి శ్రీనివాసులు, వివిధ క్రీడా అసోసియేషన్ నాయకులు, పీఈటీలు, అధిక సంఖ్యలో క్రీడాకారులు పాల్గొన్నారు.

## తెలంగాణ బయో సైన్స్ ఫోరం ఆధ్వర్యంలో టాలెంట్ టెస్ట్

నాగర్ కర్నూల్ జిల్లా డిసెంబర్ 17, నగరనిజం ప్రతినిధి ఎర్రం నాగేంద్రం) నాగర్ కర్నూలు జిల్లాలో జిల్లాస్థాయి బయోసైన్స్ టాలెంట్ టెస్ట్ జడ్.పి.హెచ్.ఎస్ తాడూరు నందు నిర్వహించడం జరుగుతున్నది. ఈ జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్ లో జిల్లాలోని 20 మండలాల నుండి తెలుగు మీడియం నుండి ఇద్దరు ఇంగ్లీష్ మీడియం నుండి ఇద్దరు పాల్గొనున్నట్లు తెలంగాణ బయోసైన్స్ ఫోరం నాగర్ కర్నూలు జిల్లా అధ్యక్షులు పబ్బ శేఖర్ గౌడ్ మరియు జిల్లా ప్రధాన కార్యదర్శి జగదీశ్వర్ రెడ్డి ప్రకటనలో తెలిపారు. టాలెంట్ టెస్ట్ ఉదయం 10 గంటలకు ప్రారంభమగునని, ఈ పరీక్షకు సకాలంలో హాజరు కాగలరని గై టీచర్స్ ను కోరనైనది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా జిల్లా విద్యాశాఖ అధికారి పాల్గొననున్నారు.

## సైన్స్ పట్ల ఆసక్తి పెంచేలా తరగతి గదిలో బోధన జరగాలి: డిఇఓ రమేష్ కుమార్



నాగర్ కర్నూల్ జిల్లా డిసెంబర్ 17 (నగర నిజం ప్రతినిధి ఎర్రం నాగేంద్రం) సైన్స్, గణితం, భౌతిక, రసాయన శాస్త్రాలలో పట్టు ఉన్నప్పుడే సాంకేతిక ప్రగతి సాధ్యపడుతుందని అందుకు అనుగుణంగానే బయో సైన్స్, ఫిజికల్ సైన్స్, ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులలో సైన్స్ పట్ల ఆసక్తి పెంచేలా ప్రయోగాలతో విద్యాబోధన జరగాలని నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్ అన్నారు. జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో సైన్స్ అకాడమీ మరియు టెక్ మహేంద్ర వారు సంయుక్తంగా నిర్వహించిన జీవశాస్త్ర మరియు భౌతిక రసాయన శాస్త్ర ఉపాధ్యాయుల ప్రయోగాలపై శిక్షణా కార్యక్రమాన్ని నవంబర్లో ఐదు రోజులపాటు నిర్వహించిన వర్క్ షాప్ లో పాల్గొన్న సైన్స్ ఉపాధ్యాయులకు మంగళవారం నాగర్ కర్నూల్ పట్టణంలోని సైన్స్ అండ్ ఆర్ట్స్ డిగ్రీ కళాశాలలో 73 మంది సైన్స్ ఉపాధ్యాయులకు తరగతి గదిలో వినియోగించే సైన్స్ కిట్లు పంపిణీకి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్ హాజరై మాట్లాడుతూ..... సైన్స్ ఉపాధ్యాయులు ప్రయోగ కృత్యంతో బోధిస్తే విద్యార్థులు శాస్త్ర సాంకేతిక రంగాలలో అభివృద్ధి చెందే విధంగా ఉంటుందని, విద్యార్థులు సైన్స్ పట్ల మక్కువ పెంచుకొని బావి శాస్త్రవేత్తలుగా ఎదగడానికి అవకాశం ఉందన్నారు సైన్స్ ప్రయోగశాలల ద్వారా విద్యార్థులలో శాస్త్ర విజ్ఞానం పట్ల జిజ్ఞాసను సైన్స్ అధ్యాపకులే పెంచాలన్నారు. విద్యార్థులలో మేధస్సును పెంచి సమాజానికి ఉపయోగపడేలా తీర్చిదిద్దాలన్నారు. తరగతిగదిలో ఉపాధ్యాయుడి భోధన ప్రవర్తనను బట్టి విద్యార్థుల విద్య ప్రమాణాలు ముడిపడి ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో సెక్టోరియల్ అధికారులు షర్ఫుద్దీన్, నూరుద్దీన్, శోభారాణి జీవశాస్త్ర ఫోరం సభ్యులు శేఖర్ గౌడ్, జగదీశ్వర్ రెడ్డి ఎఫ్ పి ఎస్ టి సభ్యులు నాగరాజు కృష్ణారెడ్డి సైన్స్ అకాడమీ సభ్యులు సత్యానంద్ రేవతి అమీర్ మరియు వివిధ పాఠశాలల సైన్సు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఇబ్రహీంపట్నం ఏఎంసీ వైస్ చైర్మన్, డైరెక్టర్లకు సత్కారం



ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 17 ( నగరనిజం ) : ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ నూతనంగా ఎన్నికైన వైస్ చైర్మన్ మంకాల కరుణాకర్, డైరెక్టర్లు దొంతరమోని రాజు, తుమ్మటి శ్రీశైలం యాదవ్, కరుణాకర్ రెడ్డిలను కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కోడూరి రమేష్ మంగళవారం మార్కెట్ కమిటీ కార్యాలయంలో శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. రైతుల శ్రేయస్సు కోసం అహర్నిశలు కృషి చేయాలని కోరారు. రైతులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ రైతుల సంక్షేమానికి పాటుపడాలన్నారు. రైతాంగానికి పూర్తి స్థాయిలో తమ సేవలను అందిస్తూ, రైతులకు పూర్తి స్థాయిలో భరోసా కల్పించాలన్నారు. ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సహకారంతో మార్కెట్ కమిటీని అభివృద్ధి పథంలో తీసుకెళ్లేందుకు నిరంతరం కృషి చేయాలని కోరారు. అనంతరం వైస్ చైర్మన్ మంకాల కరుణాకర్, డైరెక్టర్లు కోడూరి రమేష్ కు కృతజ్ఞతలు తెలిపారు. సన్మానించిన వారిలో తదితరులున్నారు.

## డాక్టర్ గుమ్మడి వెన్నలను కలిసిన కొంతం యాదిరెడ్డి



ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 17 ( నగరనిజం ) : తెలంగాణ సాంస్కృతిక సారథి చైర్పర్సన్ డాక్టర్ గుమ్మడి వెన్నెలను తెలంగాణ ఉద్యమ నాయకులు కొంతం యాదిరెడ్డి మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. ఉద్యమకారుల కష్టాల గురించి సమస్యల గురించి హామీల గురించి వెన్నెలకు వివరించారు. ఉద్యమకారులకు న్యాయం చేసేలా తమ వంతుగా కృషి చేయాలని వేడుకున్నారు. ఉద్యమకారుల న్యాయమైన డిమాండ్లను సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. సానుకూలంగా స్పందించిన వెన్నల తప్పకుండా సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి ఉద్యమకారుల హామీలను నెరవేర్చేందుకు కృషి చేస్తానని ఆమె హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కళాకారులు కృష్ణ, కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

### కౌన్సిలర్, టీపీసీసీ సభ్యులు కాకుమాను సునీల్




ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 17 ( నగరనిజం ) : సీసీ రోడ్డు పనులల్లో నాణ్యత ప్రమాణాలు తప్పకుండా పాటించాలని కౌన్సిలర్, టీపీసీసీ సభ్యులు కాకుమాను సునీల్ అన్నారు. మంగళవారం తుర్కయంజాల్ మున్సిపాలిటీ కమ్మగూడ 18 వ వార్డు విశిష్ట 1 కాలనీ టూ వశిష్ట 2 కాలనీ మెయిన్ రోడ్డులో నూతన సీసీ రోడ్డు వేయుటకు స్థానిక కౌన్సిలర్ కాకుమాను సునీల్ రోడ్డు కటింగ్ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా కాకుమాను సునీల్ మాట్లాడుతూ... అభివృద్ధి పనుల్లో నాణ్యత తప్పకుండా పాటించాలన్నారు. విడతల వారీగా అన్ని కాలనీల అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు వివరించారు. 18 వ వార్డును ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ మల్ రెడ్డి అనురాధ రాంరెడ్డిల సహకారంతో 18 వ వార్డును అభివృద్ధి పథంలో నడిపేందుకు కృషి చేస్తానని తెలిపారు. అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. కాలనీల వాసుల అభివృద్ధి,సంక్షేమమే తమ లక్ష్యమని అన్నారు. కాలనీల వాసులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని, ఎలాంటి ఇబ్బందులూ ఉన్న నేరుగా తమ దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారం కోసం కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో విశిష్ట కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆదిభట్ల రోడ్డును నాలుగులైన్ల రోడ్డుగా మార్చాలి

### రోడ్డు మార్గానికి రతన్ టాటా పేరును పెట్టాలి

### ఆదిభట్ల మున్సిపల్ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి

### టీజీఐఐసీ ఎండీ డాక్టర్ విష్ణువర్ధన్ రెడ్డికి వినతి



ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 17 ( నగరనిజం ) : ఆదిభట్ల టీసీఎస్ జంక్షన్ ఎరోస్పేస్ మీదుగా నాదర్గుల్ వెళ్ళే ప్రధాన రహదారిని సెంట్రల్ లైటింగ్ సిస్టంతో నాలుగు లైన్ల రోడ్డును ఏర్పాటు చేయాలని ఆదిభట్ల మున్సిపల్ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి కోరారు. ఈ మేరకు ఆయన మంగళవారం తెలంగాణ రాష్ట్ర పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ విష్ణువర్ధన్ రెడ్డిని కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఆదిభట్ల రోడ్డు మార్గానికి పద్మ విభూషణ్ అవార్డు గ్రహీత రతన్ టాటా పేరును పెట్టాలని సూచించారు. టీసీఎస్ ఆవరణలో కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయాలన్నారు. ఆదిబట్ల మున్సిపల్ అభివృద్ధికి మరింతగా కృషి చేయాలని కోరారు. దీనికి డాక్టర్ విష్ణువర్ధన్ రెడ్డి సానుకూలంగా స్పందించినట్లు మర్రి నిరంజన్ రెడ్డి తెలిపారు. అనంతరం మర్రి నిరంజన్ రెడ్డి ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికి దృష్టికి తీసుకెళ్లారు. ఆయన జిల్లా ఇన్చార్జ్ మంత్రి శ్రీధర్ బాబు, సీఎం రేవంత్ రెడ్డితో చర్చించి ఏర్పాటుకు కృషి చేస్తానని తెలిపారు. మర్రి నిరంజన్ రెడ్డి వెంట తదితరులున్నారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# తెలంగాణ గ్రామీణ బ్యాంకుగా మారనున్న ఏపీజీవిబి

### గట్టుప్పల ఏపీజీవిబి బ్రాంచ్ మేనేజర్ శోభారాణి



గట్టుప్పల (నగరనిజం):ప్రతినిధి రమేష్ )డిసెంబర్ 17:నల్గొండ జిల్లా గట్టుప్పల మండలం భారత ప్రభుత్వ ఆర్థిక సేవల విభాగం వారి ఆదేశానుసారం ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంకు సేవలను 1 జనవరి 2025 నుండి తెలంగాణ రాష్ట్రం లో తెలంగాణ గ్రామీణ బ్యాంకు లో విలీనం చేయబడి తమ కార్యకలాపాలను కొనసాగిస్తాయి, ఈ సందర్భంగా ఘట్టుప్పల బ్రాంచ్ మేనేజర్ శోభారాణి మాట్లాడుతూ ఈ విభజన క్రమంలో ఏర్పడే సాంకేతిక సమస్యల కారణంగా తేదీ 28-12-2024 నుండి 31-12-2024 వరకు అన్ని శాఖలలో బ్యాంకింగ్ సేవలు అన్ని ఆన్ లైన్ లావాదేవీలు మొబైల్ బ్యాంకింగ్ యూపీఐ ఏటీఎం ఖాతాదారులు సేవ కేంద్రాలు సిఎస్పీ మొదలైనవి అందుబాటులో ఉండకపోవచ్చని ఖాతాదారులు సహకరించి మీ యొక్క అత్యవసర లావాదేవీలను తేదీ 27-12 2024 లోపు పూర్తి చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు, ఖాతాదారులు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తమ ఏకౌంట్ నెంబర్ అదే విధంగా కొనసాగుతుందని చెప్పారు, ఖాతాదారులు ఏమైనా సందేహాలు ఉంటే తమ శాఖను సంప్రదించాలన్నారు..

# దేశవ్యాప్త సమగ్ర కులగనన సాధన కోసం దద్దరిల్లిన జంతర్ మంతర్

### బీసీ ప్రధాని దేశానికి సిగ్గుచేటు

### ఆర్ఎస్ఎస్ చీఫ్ బీసీని నియమించాలి

### రెండు శాతం అగ్రవర్ణ పేదలకు 10 శాతం రిజర్వేషన్లు సిగ్గుచేటు

### తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు మేకపోతుల నరేందర్ గౌడ్




నగర నిజం, న్యూఢిల్లీ : దేశవ్యాప్త కులగనన కోసం తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు మేకపోతుల నరేంద్ర గౌడ్ మంగళవారం ఢిల్లీలో గర్జించారు. జంతర్ మంతర్ ధర్నా చౌక్ లో ఏర్పాటుచేసిన మహాధర్నా లో కేంద్ర ప్రభుత్వంపై ఆయన నిప్పులు చెరిగారు. 1931 నాటి నుండి బీసీలకు రిజర్వేషన్ తగ్గించుకుంటూ వస్తున్నారని ఆయన అభివర్ణించారు. కేవలం రెండు శాతం అగ్రవర్ణాల పేదలుకు 10 శాతం రిజర్వేషన్ కల్పించడం కేంద్ర ప్రభుత్వం దిక్కుమాలిన ఆలోచన అని అన్నారు. కేంద్ర ప్రభుత్వానికి హిందూ నిదానం తప్పితే, ప్రజల ప్రగతి కొరకు చేసిందేమీ లేదు అన్నారు. రాహుల్ గాంధీ కులం మతంతో సంబంధం లేదని అన్నారు. మాకు కావాల్సింది కులగనన అన్నారు. అమెరికా లాంటి దేశంలో బెగ్గింగ్ చేస్తే శిక్షలు ఉంటాయి. మనదేశంలో 300 కులాలు అడుక్కోవడమే వృత్తి అని రికార్డుల్లో నమోదు చేశారని నరేందర్ గౌడ్ కీలక వ్యాఖ్యలు చేశారు. 1992- 93లో బీసీ రిజర్వేషన్ ఏర్పాటులో 27 శాతం రిజర్వేషన్లు, 11 శాతానికి తగ్గించి బీసీలకు తీరని అన్యాయం చేశారని ఆయన అభివర్ణించారు. మండల కమిషన్ కి బిజెపి, సిపిఐ, సిపిఎం, కాంగ్రెస్ వ్యతిరేకంగా వివరించాయని నేడు కాంగ్రెస్ తన తప్పును గ్రహించి బీసీ కులగణనకు పూర్తి మద్దతు ఇస్తుందని తెలిపారు. బిజెపికి బీసీల మీద ప్రేమ ఉంటే ఆర్ఎస్ఎస్ చీఫ్ గా ఆలే శ్యాంజిని నియమించాలని డిమాండ్ చేశారు. ప్రతిరోజు ఉచితల పేరు మీద ప్రజలను సోమరిపోతులు చేస్తున్నారన్న మాజీ ఐపీఎస్ జయప్రకాష్ నారాయణ వాదనని నరేందర్ గౌడ్ కొట్టిపారేస్తూ వంగ్యంగా మాట్లాడారు. తెలంగాణలో కులగణన అంతిమ దశలో ఉందని నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి అన్నారు. నరేంద్ర గౌడ్ ఏర్పాటు చేసిన ధర్నాకు సంఘీభావం ప్రకటిస్తూ మాట్లాడారు. కులగననకు బిజెపి సహకరించడం లేదని అన్నారు. గతంలో వీపీ సింగ్ ను బిజెపి బలవంతంగా గద్దెదించారని అన్నారు. కులగనన్నకు దేశంలో రాహుల్ గాంధీ రాష్ట్రంలో రాష్ట్ర ప్రభుత్వం అనుకూలంగా ఉందన్నారు. నరేందర్ గౌడ్ శ్రమ వృధా కాదు అని మల్లు రవి అన్నారు. మాజీ ఎంపీ రాపోలు ఆనంద్ భాస్కర్ మాట్లాడుతూ 1931 నుంచి కుల గణనా అనే అంశం ఆటంకాలు నడుమ నలిగి నలుగుతూనే ఉంది అన్నారు. సోనియా గాంధీ, రాహుల్ గాంధీ కులగణన అనుకూల వైఖరి ప్రదర్శిస్తున్నారు అన్నారు.రాజ్యాంగ పదవుల కోసం శాసనకర్తలు కావాల్సిన అవసరం ఉందన్నారు. రిటైర్డ్ చీఫ్ ఇంజనీర్ ఓబీసీ ఇంటలెక్చువల్ ఫోరం జాతీయ అధ్యక్షులు ఆళ్ల రామకృష్ణ మాట్లాడుతూ అంబానీకు 28 న్యూస్ ఛానల్లు, 21 న్యూస్ పేపర్లు ఉన్నాయన్నారు. కేంద్రం ఈ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్లు కోటాను తీసుకొచ్చి బీసీలను మోసం చేసిందన్నారు. పూలే అంబేద్కర్ అడుగుజాడల్లో మేకపోతుల నరేందర్ గౌడ్ నడుస్తున్నారని అన్నారు.అనంతరం సాధిస్తాం కులగననాన్ని నినాదాలుతో హోరెత్తించారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ సరికొండ రామ కృష్ణంరాజు, గిరగని బిక్షపతి,ఎర్ర శ్రీహరి, కడబోయిన మల్లేష్ యాదవ్, తవటం సత్యం, దేశగాని నాగరాజుగౌడ్, కొత్త విజయ్ బాబు, మహేష్, బత్తుల మహేంద్ర యాదవ్, కలాల నరసింహులు, పెంట అజయ్ పటేల్, కాల్వ మధు బాబు, పొన్నం ఉపేందర్ నాయుడు, దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

NN NEWS

నగర నిజం

NN NEWS
నగరనిజం

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE